# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 1, 2025 | సంపుటి - 20 | సంచిక 142 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు



### ఏడు మరణాలు నమోదు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. 2లో

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ



### పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
### కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
### తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
### అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు.

హైదరాబాద్ : గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి 2లో

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

### వారితో ప్రజలకు ఏం ఉపయోగం
### కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
### సైన్యం ఆత్మస్థైర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
### మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్ : భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేం దుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపై చర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా..

మిగతా 2లో

## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం



### నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
### ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
### భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ

మిగతా 2లో

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

### సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
### ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
### రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ : చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నా మని కొనియాడారు. మన సైనికులు అద్భు తమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశం సించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లా డారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్ లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని

మిగతా 2లో



# ప్రజాసమస్యలపై టీజేఎఫ్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం



### స్పష్టం చేసిన ప్రజా సంఘాలు మేధావులు
### తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని టీజేఎఫ్ కొనసాగించాలి ..
### స్వరాష్ట్రంలో మిగిలిపోయిన ప్రజల ఆకాంక్షల సాధనకు నడుం కట్టాలి..
### నాటి ఉద్యమంలో సమన్వయం చేసినట్టే ప్రజా సంఘాలను పార్టీలను సమన్వయం చేయాలి..
### టీజేఎఫ్ పోషించే పాత్రకు మా సంపూర్ణ మద్దతు
### టీజేఎఫ్ రజతోత్సవ సభలో పాల్గొన్న వక్తలు

హైదరాబాద్ : నాటి తెలంగాణ ఉద్యమం లో కనబరిచిన స్ఫూర్తి ని తిరిగి నేడు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగించాలని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఇంకా మిగిలిన ప్రజా ఆకాంక్షలను అవసరాలను పరిపూర్ణం చేసేదిశగా తెలంగాణ ప్రగతి ఎజెండాను రూపొందించి అమలుకోసం ప్రజలతరఫున పోరాడాలని తెలంగాణ ప్రజాసంఘాల నేతలు, మేధావులు టీజేఎఫ్ కు సూచించారు. తెలంగాణ సమాజం తెలంగాణ జర్నలిస్టుల వైపు మరోసారి చూస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. 25 ఏండ్ల తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భావ రజతోత్సవాల ప్రారంభోత్సవ సభ ఆదివారం హైదరాబాద్ జలవిహార్ లో ఘనంగా జరిగింది. టి జె ఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన సభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా జర్నలిస్టులు హాజరయ్యారు. నాటి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న విద్యార్థి ఉద్యోగ అడ్వకేట్ సాంస్కృతిక తదితర పలు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం దాకా సాగిన విమలక్క ఆటపాటల ధూమ్ ధామ్‌తో రజతోత్సవ సభ సందర్భంగా నాటి ఉద్యమ వాతవరణం నెలకొంది. మానుకోట ప్రసాద్ బృందం కళాకారులచే సాగిన సాంస్కృతిక కార్యమాలు సభలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కోదండరాం, దాసోజు శ్రవణ్,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వి సీ గంటా చక్రపాణి,

మిగతా 2లో

# ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ : అత్యంత ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహించామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థ్యాంక్స్" లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని 'సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుందని, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు రూ. 40 కోట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని, ఆచరణలో పెట్టాల్సింది ఉద్యోగస్తులు, అధికారులేనని మీలాంటి అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందదన్నారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని,ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదన్నారు. పైగా... ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వచ్చింద మనకు చాలా తక్కువ సమయం మాత్రమే దొరికింది. అయినా... మీరంతా కష్టపడి.. ఒకరికొకరు సమన్వయం చేసుకుని... ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి... ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే.కారణం మీరేనని, మీరు పడిన శ్రమ. మీరు చూపిన చొరవేనని, ఉద్యోగస్తులను కొనియాడారు. 2లో

# జూన్ 10న దేశవ్యాప్త బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపు



3

హైదరాబాద్ : భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి నంబళ్ళ కేశవరావుతో సహా 28 మంది మావోయిస్టుల హత్యకు నిరసనగా జూన్ 10 వ తేదీన దేశవ్యాప్త బంద్ కు ఆ పార్టీ పిలుపునిచ్చింది. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ (బీఆర్) సహా 27 మంది అమరుల స్మారక సభలు జరపాలని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ ఓ ప్రకటన విడుదల చేశారు. అభయ ప్రకటన పూర్తి పాఠం... భారత విప్లవోద్యమ నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ బసవరాజ్ (నంబాల కేశవరావు) అమర్ రహే.

# దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

కేరళలో 1,147 పాజిటీ–వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి



సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను సప్లై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

**తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం**

**ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం**

**ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్**

హైదరాబాద్ : దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ-ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ–ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ–, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ–లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు– ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు– రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ– ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు– ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ–, దాని అనుబంధ రంగాలతో పాటు– ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు– కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పిడిఎస్–ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ–ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ– ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ–ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ–ఆర్ పరిశీలించారు.

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు– చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు– చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాస రాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు–చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

బీఅర్ఎస్, బిజెపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజెపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజెపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజెపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ–లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# ప్రజా సమస్యలపై టీజేఎఫ్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం

సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, సీనియర్ ఎడిటర్ కె శ్రీనివాస్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉపాధ్యక్షు[illegible]దకుమార్, అరుణోదయ విమలక్క, వీక్షనం ఎడిటర్ వేణుగోపాల్, ఉద్యోగసంఘాల నేతలు దేవీప్రసాద్, సి విఠల్, అయాచితం శ్రీధర్, అడ్వకేట్ జేఏసీ రాజేందర్ రెడ్డి, నల్ల ప్రహ్లాద్, విద్యుత్ జేఏసీ నేతలు జానయ్య, శివాజీ, ఓ యు విద్యార్థి సంఘాల నేతలు రాజారాం యాదవ్, కోట శ్రీనివాస్, మందల భాస్కర్, జంజర్ల రమేష్, స్టాలిన్, తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందించుకోవాలని తెలంగాణ సమాజం తెలంగాణ జర్నలిస్టుల దిశగా చూస్తున్నదని ఆ దిశగా టి జె ఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర కార్యవర్గం చొరవచుపాలని వక్తలు సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన లో తెలంగాణ జర్నలిస్టు ఫోరం టీజేఎఫ నిర్వహించిన పాత్ర గొప్పదనీ, విభిన్న భావజాలాలు కలిగిన తెలంగాణ ఉద్యమ సంస్థలను సంఘాలను పార్టీలను సమన్వయం చేస్తూ రాష్ట్ర సాధన పోరాటంలో సంఘటిత పరచడం చాలా సంక్లిష్టమైన కార్యాచరణ అని.. అంతటి కష్టతరమైన కార్యాన్ని దిగ్విజయంగా కొనసాగించి..రాష్ట్ర సాధనలో కీలక బాధ్యతను నిర్వర్తించిన... టి జె ఎఫ్ ను అభినందిస్తున్నామన్నారు. తమ ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకోసం సంఘం పెట్టీ పోరాడిన జర్నలిస్టుల సంఘం ప్రపంచంలోనే తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) మాత్రమే నని వక్తలు కొనియాడారు. జై తెలంగాణ నినాదాలతో దద్దరిల్లిన సభ.. పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన పోరాడుతూ తెలంగాణ ప్రజల అస్తిత్వాన్నీ ఆకాంక్షలను కాపాడుకోవాల్సిన బాధ్యత దేనన్నారు. ప్రజలు తెలంగాణ జర్నలిస్టుల వైపు చూస్తున్నారు. నాటి ఉద్యమ స్పూర్తిని కొనసాగించాలనీ పునరుద్ఘాటించారు. 25 ఏండ్ల రజతోత్సవ వేడుకలు ఏడాది పాటు కొనసాగుతున్న నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటమని అల్లం నారాయణ తెలిపారు టీ జె ఎఫ్ రజతోత్సవ సభలో టీయూ డబ్ల్యూ జే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేష్ హజారీ, కోశాధికారి యోగి, తెమ్జు అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, కార్యదర్శి రమణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న జర్నలిస్టులతో రజతోత్సవ సభ విజయవంతమైంది.

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

భోపాల్ : పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ బృందం మూడు రోజుల పాటు– అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు. భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ– కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

# జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు

**వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం**

**ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్**

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్‌కి చెందిన 6 ఫైటర్ జెట్స్‌ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా, సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ధ్రువీకరించింది. పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్‌కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్‌తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు.

# ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు

జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు కష్టపడ్డారని,పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని, కృషిచేసిన ప్రతి ఒక్కరికి న మంత్రి అభినందనలు తెలిపారు. భద్రత, నీటి సరఫరా, అన్నదానం, మెడికల్ సౌకర్యాలు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం ం ఇలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారన్నారు. మీ చొరవ వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన “సరస్వతి నవరత్న మాలా హారతి“ కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందని,ఇందుకు మీ అందరికీ మరోసారి ప్రత్యేక అభినందనల్ను తెలిపారు.ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు రూ.10 కోట్ల ఆదాయం వచ్చిందని,ఆర్టీసీ బస్సుల్లో “ఉచిత ప్రయాణం” అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని, మంత్రి తెలిపారు. కొందరూ సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించి మమ్మల్ని బద్నాం చేసే ప్రయత్నం చేశారని, మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈరోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని,ఎప్పటికప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు .మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని, స్వచ్ఛంద సంస్థల కృషి కూడ్గా ప్రశంసనీయమని, వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు మంత్రి తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని,2027లో రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని, ఈ విషయంలో అసలు రాజీ పడబోమన్నారు. ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి... అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని,ముఖ్యంగా మీ పాత్ర కీలకమని,ప్రభుత్వం మీ వెంట ఉంటుందన్నారు. కాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని,త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామన్నారు. ఓవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,అందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్మాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు.అయినా... కొందరు పనిగట్టుకొని మేమేం చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ పుష్కరాల స్పూర్తితో అధికారులు మరింత జోష్ తో... టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

# కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

**కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు**

**నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా**

**బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ**

**ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం**

**తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ**

**నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్ : కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు.ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు..

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

### అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు

### ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష

### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళు తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## కెసిఆర్ మోడల్ అభివృద్ధే కావాలి

### కాంగ్రెస్ అభివృద్ధిని గమనించండి

### కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాబు : వేముల

నిజామాబాద్ : కెసిఆర్నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏం సాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు.

## వేములవాడ గోశాలను సందర్శించిన కలెక్టర్

### అనారోగ్యంతోనే 8 కోడెలు మృత్యువాత

### కలెక్టర్‌కు అధికారుల వివరణ

### తగు రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అయితే కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు- తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జూన్ 10న దేశవ్యాప్త బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపు

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ కేంద్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. కార్యకర్తలను హత్య చేయడాన్ని ఖండిస్తూ జూన్ 10న దేశవ్యాప్తంగా బంద్ ను పాటించండి. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ (బీఆర్) సహా 27 మంది అమరుల స్మారక సభలు జరపండి మే 21 భారత విప్లవోద్యమ చరిత్రలో చీకటిరోజు. ఆ రోజున బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు, రక్తపిపాసులు, నరహంతకులైన దేశ ప్రధాని నరేంద్రమోదీ, దేశ హోంమంత్రి అమిత్ షాల ఆదేశాలను అనుసరించి భారత సైన్యం, పారామిలిటరీ, కమాండో బలగాలు, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర పోలీసు బలగాలు నారాయణపుర్ జిల్లా, మాడ్ ప్రాంతంలో సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజ్ సహా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన వివిధ స్థాయి నాయకత్వ కామ్రేడ్స్ ను, సభ్యులను హత్యచేసాయి. ఈ హత్యకాండ సాగించిన భద్రతా బలగాల పట్ల తనకెంతో గర్వంగా ఉందని మోదీ, ఇది చారిత్రాత్మక విజయమని అమిత్ షాలు ప్రకటించారు. ఈ ప్రకటనల ద్వారా వారు తమ రక్తపిపాస, నరహంతక స్వభావాన్ని మరోమారు నిర్లజ్జగా ప్రకటించుకున్నారు. ఈ హత్యకాండకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూన్ 10 నాడు బంద్ పాటించాలని దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది అమరవీరుల స్మారకసభలు జరపాల్సిందిగా పిలుపునిస్తున్నాం. మార్చి చివరి వారంలో జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ప్రకటన విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పిస్తే మా పార్టీ అందుకు సిద్ధమేనని మార్చి 28న పత్రికా ప్రకటన ద్వారా మా వైఖరిని ప్రకటించాం. ఆ తర్వాత రెండు సార్లు మా కేంద్రకమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ అభయ్, దండకారణ్య స్పెషల్ జోన్ లోని ఉత్తర్-పశ్చిమ్ సబ్ జోన్ల మీడియా ప్రతినిధి కామ్రేడ్ రూపేష్ రెండు సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'కగార్' యుద్ధాన్ని ఆపివేసి శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పించాలని కోరారు. ఈ ప్రకటనలను ఏమాత్రం లెక్క చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరమ ఫాసిస్టు పద్ధతుల్లో 'కగార్' యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 85 మంది కామ్రేడ్స్ ను హత్య చేసాయి. ఏప్రిల్ 21 నాడు ఝార?ండ్ రాష్ట్రంలోని బొకారొ జిల్లాలో మా పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక్ (ప్రయాగ్ మాంజీ)ని హత్య చేసారు. 24 ఏప్రిల్ నుండి మే 8 మధ్య కర్రెగుట్టల్లో 31 మందిని హత్యచేసారు. గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు దాదాపు 540 మంది విప్లవకారులను, జల్, జంగల్, జమీన్ కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేసాయి. మావోయిస్టు రహిత భారత్ ఏర్పాటు కోసం మార్చి 31, 2026 వరకు ఈ హత్యకాండను కొనసాగిస్తామని దేశప్రధాని, హోంమంత్రులు పదే పదే ప్రకటిస్తున్నారు. శాంతి చర్చలకు సిద్ధమేనని ప్రకటించినప్పటినుండి దాదాపు గత 2 నెలలుగా మేము ప్రభుత్వ సాయుధ బలగాలపై దాడులు చేయకుండా సంయమనం పాటించాం. ఈ స్థితిలో శాంతి చర్చలకు సిద్ధంగా లేని బీజేపీ పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్టు వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బలమైన, విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిందిగా యావత్తు దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం. కామ్రేడ్ బసవరాజ్ శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, జియన్నపేట గ్రామంలో 1955లో జన్మించారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు శ్రీకాకుళం జిల్లాలో విద్యాభ్యాసం చేసిన ఆయన 1974 నుండి 1979 వరకు వరంగల్ లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో కెమికల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించారు. 1974 చివర్లో విప్లవ విద్యార్థి సంఘ సభ్యుడిగా చేరారు. 1975 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాడికల్ విద్యార్థి సంఘ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ఉత్తర తెలంగాణ గెరిల్లా జోన్ పర్ స్పెక్టివ్-దండకారణ్య ఉద్యమ పర్ స్పెక్టివ్ సర్క్యులర్ ప్రకారం ఆనాటి రాష్ట్రకమిటీ దండకారణ్య ప్రాంతానికి 7 దళాలను పంపింది. ఆ సమయంలో తూర్పుగోదావరి విశాఖపట్నం జిల్లాల్లోకి పంపబడిన దళానికి కామ్రేడ్ గంగన్న పేరుతో కమాండర్ గా ఉన్నారు. 1983లో రెండు దళాలకు నాయకత్వాన్ని అందించే కో-ఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టి జిల్లాకమిటీ సభ్యుడిగా ఎదిగారు. 1985లో డివిజనల్ (జిల్లా) కమిటీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 1987లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడయ్యారు. 1991లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2001లో భారత కమ్యూనిస్టు పార్టీ (పీపుల్స్ వార్) కాంగ్రెస్ లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయి, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టారు. ఈశాన్య భారతంలో జాతుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేస్తున్న కొన్ని సంస్థలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడడానికి ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కృషి చేసారు. 2017 వరకు అదే బాధ్యతల్లో కొనసాగారు. 2017 నుండి ఇప్పటివరకు గత 8 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ వచ్చారు. 51 సంవత్సరాల తన విప్లవ జీవితంలో కామ్రేడ్ బసవరాజ్ భారత విప్లవోద్యమానికి గొప్ప సేవలు (కంట్రిబూషన్) అందించారు. 1970వ దశకంలో వరంగల్-హన్మకొండ-కాజీపేట ప్రాంతంలో విప్లవ విద్యార్థి-యువజన ఉద్యమాన్ని నిర్మించారు. 1980వ దశకంలో దండకారణ్య విప్లవోద్యమ నిర్మాతల్లో ఒకరిగా నిలిచారు. 1990వ దశకంలో ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలను గెరిల్లా జోన్ స్థాయి ఉద్యమాలుగా అభివృద్ధి చేయడంలో ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించారు. 2000 నుండి 2017 వరకు దండకారణ్యం, బిహార్ - ఝార?ండ్ గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యాన్ని (పీ.ఎల్.జీ.ఏ.ను) ఏర్పాటు చేయడంలో, గెరిల్లాయుద్ధాన్ని/ప్రజాయుద్ధాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడంలో, ప్రజారాజ్యాధికార అంగాల (జనతన సర్కార్ల) ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారు. ఈ మొత్తం కృషిలో సైద్ధాంతిక, రాజకీయ, మిలిటరీ, నిర్మాణ రంగాల్లో గొప్పగా కృషి చేసారు. 1985, 1991లో పార్టీలో తలెత్తిన అతివాద, మితవాద పంథాలను ఓడించడంలో, 2001, 2007 కాంగ్రెస్ ల్లో ముందుకు వచ్చిన అతివాద పంథాలను ఓడించడంలో ముందున్నారు. దారగడ్డ ఆంబుష్ నుండి మొదలుకొని ముకరం ఆంబుష్ (2010) వరకు అనేక సైనిక చర్యల పథక రచనలో (ప్లానింగ్), బలగాల మోటివేషన్ లో అగ్రగామి పాత్ర పోషించారు. కొన్ని చర్యల్లో ప్రత్యక్షంగా కమాండర్ గా వ్యవహరించారు. పీ.ఎల్.జీ.ఏ.ను సుశిక్షితమైన ప్రజా సైన్యంగా తీర్చిదిద్దడానికి అవామీ జంగ్ పత్రికకు ప్రధాన సంపాదకుడిగానే కాకుండా, అనేక మిలిటరీ శిక్షణా శిబిరాలను నడిపారు. ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ సిద్ధాంత పత్రిక 'పీపుల్స్ వార్' కు ప్రధాన సంపాదకుడిగా ఉంటూ సమర్థవంతంగా నడిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శిని కోల్పోవడం భారత విప్లవోద్యమానికి, పార్టీకి నిస్సందేహంగా భారీ నష్టమే. అయితే ఈ నష్టం శాశ్వతం కాదు. 1972లో ఆనాటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారుమజుందార్ ను పొట్టన బెట్టుకున్న దోపిడీ పాలకవర్గాలు దేశంలో విప్లవోద్యమం సమసిపోయిందని సంతోషపడ్డాయి. అనతి కాలంలోనే 1978లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో విప్లవోద్యమం పెల్లుబికింది, ఇతర రాష్ట్రాల్లో విప్లవ పార్టీ విస్తరించింది. 1999 డిసెంబర్ లో కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలను హత్య చేసి విప్లవోద్యమ వెన్ను విరిచాం అని దోపిడీ ప్రభుత్వాలు సంబరపడ్డాయి. కానీ సంవత్సర కాలంలోనే 2000 సంవత్సరంలో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడి పాలక వర్గాల గుండెల్లో సింహస్వప్నమైంది. ఆనాటి నుండి పార్టీ నాయకత్వంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన కోసం పీ.ఎల్.జీ.ఏ. ప్రజాయుద్ధాన్ని సాగిస్తోంది. కామ్రేడ్ చారుమజుందార్ అమరత్వం తర్వాత గడిచిన 53 ఏళ్లలో దేశవ్యాప్తంగా గణనీయమైన సంఖ్యలో కేంద్ర, రాష్ట్రకమిటీల సభ్యులు అమరులయ్యారు. వారి అమరత్వంతో భారత విప్లవోద్యమం నష్టపోయినప్పటికీ ఆ నష్టాల నుండి విప్లవోద్యమం కోలుకుంటూ వస్తోంది. భారతదేశంలో సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడి, పీడనలున్నంత వరకు పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు వాటికి వ్యతిరేకంగా వర్గపోరాటాలు చేస్తాయి, ప్రజాయుద్ధం చేస్తాయి. ఈ పోరాటాల, ప్రజాయుద్ధ క్రమంలోనే సామాన్య ప్రజలనుండే అసామాన్య నాయకులు రూపొందుతారు. అందుకే 'ఒక వీరుడు మరణిస్తే పుడతారు వేనవేలు' అనేది వర్గపోరాట నియమంగా మారింది. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా, కామ్రేడ్ బసవరాజ్ భారత విప్లవోద్యమానికి చేసిన సేవలను ఎత్తిపడ్తూ, ఆయనతో అమరులైన కామ్రేడ్స్ అమరత్వాన్ని ఎత్తిపడ్తూ, విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని ప్రతిఘటించేలా ప్రజలను సిద్ధం చేస్తూ అమరుల స్మారక సభలను జరపాల్సిందిగా యావత్తు దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం. అమరుల ఆశయాల సాధన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా విద్యార్థి యువజనులకు, మేధావులకు, కార్మికులకు, కర్షకులకు, మధ్యతరగతికి, జాతీయ పెట్టుబడిదార్లకు, మహిళలకు, దళితులకు, ఆదివాసులకు, మతమైనారిటీలకు, పీడిత జాతులకు పిలుపునిస్తున్నాం.

అభయ్.. అధికార ప్రతినిధి, కేంద్ర కమిటీ
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## బిజెపిలో ఎప్పటికీ బిఆర్ఎస్ కలవదు

### విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే

### మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడు తున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటు-ంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

### నిరసనగా 4న జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా

హైదరాబాద్ : ఇటీవల ఎమ్ఎల్సీ కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బహిర్గతం అయినప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వ్యవహారం హీటెక్కుతోంది. ఈ నేపథ్యంలో కవిత మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులకు నిరసనగా 4న ఇందిరాపార్క్ వద్ద జాగృతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఓపెనింగ్ కు రెడీ అయ్యింది. ఇందిరా పార్క్ వద్ద పనిచేస్తున్న తెలంగాణ జాగృతి కార్యాలయం మూసివేయనున్నారు. దీనిని బంజారాహిల్స్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసం పక్కన ఉన్న భవనంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలోకి మార్చనున్నారు. దీనికి సంబంధించిన పూజ ఏర్పాట్లు- చేస్తున్నారు. పూజ అనంతరం ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాగృతి తరఫున కేసీఆర్ కి కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై.. జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా పై.. కొత్త కార్యాలయంలో మాట్లాడనున్నారు. కేసీఆర్ కు మద్దతుగా తెలంగాణ జాగృతి తరఫున కవిత పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

### సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం

### కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు

కోనసీమ : కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏల్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

# గుదిబండ పథకాలకు పాతరేయాలి



### ఆర్థిక భారం తగ్గించుకుంటే మంచిది

హైదరాబాద్ : ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. వాటిని అమలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విపక్షఆలు ఆరు గ్యారెంటీలపై నిలదీస్తున్నాయి. అయినా అవి సానుకూలమైతేనే ముందుకు సాగాలి. ముఖ్యంఆ ఆర్టీసికి గుదిబండా మారిన ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మి పథకాన్ని కేవలం పేదలకు మాత్రమే పరిమితం చేయాలి. మిగతా వారికి అర్థను బట్టి డబ్బులతో కూడా పాస్‌లు అందచేయాలి. దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ విషయంలో ఎంతటి కష్టమైనా నిర్దయగా వ్యవహరించాలి. రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రేషన్ కార్డుదారుల్లో సగం మంది అనర్హులు ఉన్నారు. వారిని గుర్తించి ఏరిపారేయాలి. అలాగే రూపాయికే కిలో బియ్యాన్ని సమీక్షించాలి. కనీసం పదిరూపాయలకు కిలో బియ్యం అందించడం ద్వారా ఆర్థిక భారాన్ని తప్పించుకోవచ్చు. దుబారాను అరికట్టవచ్చు. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగా మారింది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాను చేశారు. వీటి సంఖ్యను కుదించాలి. మరీ జిల్లాల సంఖ్యపెరగడంతో కలెక్టర్ల ప్రాధాన్యత తగ్గింది. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం అయిన సందర్భంలో జిల్లాల విభజన అన్నది పద్ధతి ప్రకారం జరగలేదు.ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగగలదు. పేదలు కూడా గౌరవంగా బతికేలా అందరికీ ఇళ్లు కట్టించే ఆలోచన మంచిదే. అయితే ప్రజలు స్వయం సమృద్ధితో ఎదిగిలే పథకాలు రూపొందించాలి. రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. అయితే అది సాకారం కాలేదు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు అలా కాకుండా చూసుకోవాలి. ఇదే సందర్భంలో గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించుకోవాలి. లేకుంటా ఖజానాపై మరింతగా తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. కొత్త కార్డులు ఇచ్చే ముందు పాతకార్డుల్లో ఎంతమంది అర్హులో తేల్చాలి. అలాగే రైతు భరోసాలో అనర్హులను కూడా తొలగించాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తేవడం మంచిదే అయినా..క్షేత్రస్థాయిలో ఆస్పత్రులను కూడా బలోపేతం చేయాలి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించి పటిష్టం చేయాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థయిర్యం ఉన్న సిఎంగా రేవంత్ పేరు తెచ్చుకోవాలి. ఆర్థిక సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు. విత్తనాల కోసం పోరాడుతున్న వారికి స్వాంతన కలిగేలా తక్షణ చర్యలకు దిగాలి.

# మే 31న నో స్మోకింగ్ డే

### యువత స్మోకింగ్‌కు దూరం కావాలి



విజయవాడ : ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలను కబళిస్తుంది. క్యాన్సర్ రూపేణా మరణాలను కొనితెస్తోంది. ఆధునిక సమాజంలో పొగ తాగడం ఫ్యాషన్‌గా మారింది. 1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవు.పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పిలవాలని పిలుపునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది. సిగరెట్ అండ్ అదర్ టబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ లోని సెక్షన్ 4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకూడదని స్పష్టం చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తద్వారా పొగతాగే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించాల్సి ఉంది.


## నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు చేసిన ఫలితం

### శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్

తిరుపతి : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు.ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు- తెలుస్తోంది.

# పూజా విధానమే ఓ యోగ

తిరుమల : పూజ అనేది కూడా ఒక యోగ పక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే పక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ పక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలో మూఢ విశ్వాసాలకు దూరం గా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాధ్యత కూడా పెద్దవారిపై ఉంది.....దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది? అని...చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది.మనవాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. ' అలా మాట్లాడితే కళు 'పోతాయి' అని .మనకు భవవంతుని గురించి అవగాహనలేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు ... మనం వాడే మాట అదే!. కళ్లు పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !. మనం చెప్పాల్సిన సమాధానం అది కాదు. తెలియని వారికి అలా చెప్పడం వల్ల ...వారికి దేవునిపై మనసు విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.



ఆధ్యాత్మికం

## నరహరి( ఐఏఎస్ )కు బహుమతిగా అరుదైన పుష్పం

- కేవలం మే నెలలోనే పూస్తుంది.తరువాత కనిపించదు
- అరుదైన పుష్ప సేకరణ. అందమైన ఆకారం





**(హైదరాబాద్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల అనిత అనే గృహిణి మే ఫ్లవర్ గా పిలిచే ఈ మొక్కను సేకరించి ఇంటి ముందు ఆవరణలో నాటి జాగ్రత్తగా కాపాడడం జరిగింది. అందమైన ఆకారంతో మంచి సువాసన వెదజల్లుతున్న ఈ పుష్పాన్ని పలువురు ఆసక్తిగా చూస్తున్నారు. సాధారణంగా మహిళలు పూల మొక్కల్ని సేకరించి పెరటి తోటలో పెంచుతూ ఉంటారు. అందులో ఎక్కువగా అందరికీ తెలిసిన రకాలే ఉంటాయి. కానీ అనిత మాత్రం వాళ్ళందరికీ భిన్నంగా అరుదైన మొక్కల్ని సేకరించడంలో ప్రత్యేకతను చూపిస్తూ మే పుష్పం అనే ఈ రకాన్ని సేకరించి జాగ్రత్తగా కాపాడింది. కేవలం మే నెలలోనే ఇది పూలు పూయడం ఈ మొక్క ప్రత్యేకత అందుకే దీనిని మే పుష్పంగా పిలుస్తున్నారు. పుష్పించడం అయిపోయిన తర్వాత తిరిగి మళ్ళీ సంవత్సరం వరకు మొక్కకు సంబంధించిన ఆనవాళ్లు ఏవీ కూడా పైకి కనిపించకపోవడం దీని ప్రత్యేకత. తిరిగి మే నెల ప్రారంభం కాగానే మొక్క బయటికి వచ్చి తక్కువ సమయంలోనే ఇలా అందమైన పూలు పూస్తూ పలువురుని ఆకర్షిస్తున్నది.అలా తాను గత సంవత్సరం సేకరించిన ఆ మొక్క నుండి వచ్చిన మొదటి పుష్పాన్ని బసంత్ నగర్ కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి కి బహుమతిగా నేడు పంపించడం జరిగింది. ఇలా రకరకాల పూల మొక్కలను సేకరించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఆమె తెలిపారు.

## మహిళా ఉద్యోగికి వీడ్కోలు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ.:** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ లో ఉద్యోగ విరమణ పొందిన సెక్యూరిటీ గార్డు ఇ.రాధమ్మను శనివారం డివిజన్ యాజమాన్యం ఆత్మీయ సన్మానంతో వీడ్కోలు తెలిపింది. ఉదయం డివిజన్ కార్యాలయం ఆవరణలో యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, యాజమాన్యం పక్షాన పాల్గొన్న డివిజన్ జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య, సెక్యూరిటీ గార్డు గా విధులు నిర్వహిస్తూ, సర్వీస్ కాలం పూర్తిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న మహిళా సెక్యూరిటీ గార్డు ను శాలువా కప్పి, జ్ఞాపిక తో ఆత్మీయంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి లో మహిళా సెక్యూరిటి గార్డుగా విధులు నిర్వహిస్తూ.. అందరి మన్ననలను పొందుతూ.. సంస్థకు సేవలు అందించి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు జి.రవీందర్, ఏరియా ఎస్ఓ టుజీఎంఎం. రాముడు, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, డీజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఐఇ డీజీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీతా, పర్చేస్ ఎస్.ఇ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సివిల్ ఇఇ రాజు, ఐటి ప్రోగ్రామర్ అశ్వనీ, ఇతర సంఘాల ప్రతినిధులు, కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసలు



**యైటింక్లయిన్ కాలని. :** సింగరేణి రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్టు లో ఉద్యోగ విరమణ పొందిన, ఎ. కాళిదాసు ను, విధుల నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించిన ఓ. నరేష్ కుమార్, ఎం. సాంబయ్య లను శనివారం ప్రాజెక్టు యాజమాన్యం ఘన సన్మానంతో ప్రశంసించింది. ఉదయం ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాజమాన్యం పక్షాన పాల్గొన్న ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్, ఎలక్ట్రీషియన్ గా విధులు నిర్వహిస్తూ.. సర్వీస్ కాలం పూర్తి చేసిన అక్కలదేవి కాళిదాసు ను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఆత్మీయంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అలాగే విదుల నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించిన ఆపరేటర్ ఉడ్నాల నరేష్ కుమార్, హెడ్ ఓవర్ మెన్ మోత్కూరి సాంబయ్య లను శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసించారు. అలాగే ఐఎన్టియూ సి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ తోటి సభ్యులతో కలిసి వారిని చేనేత కండువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ సన్మాన కార్యక్రమంలో మేనేజర్ డి. రమేష్, అధికారులు ఎ. కోటయ్య, మోహన్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు డి.టి. రావు, ఐఎన్టియూసి నాయకులు కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జక్కుల చంద్రయ్య, గంధం శ్రీనివాస్, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరేసుకుని వ్యక్తి మృతి.....!



**మానకొండూర్,మే 31, :** మద్యం మత్తులో ఉరివేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కుక్క రమేష్(40)అనే వ్యక్తి గత సంవత్సరం నుండి మద్యానికి బానిసై శుక్రవారం రాత్రి మద్యం మత్తులో ఇంటి దూలానికి ఉరివేసుకుని మృతిచెందాడు. మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బి.సంజీవ్ తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి..

◆ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..

**జమ్మికుంట మే 31 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుండి 100 రోజుల వరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు విధిగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ పతాక ఆవిష్కరణ మొదలుకొని సెప్టెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పలు కార్యక్రమాలలో హాజరు కావాలని ఆయన తెలిపారు. వార్డులలో డ్రైన్, నాళాలు గుర్తించాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమలపై వార్డులలో ప్రజలకు మరొక్కసారి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి సోషల్ మీడియాలతో ప్రచారం చేయాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు సంఘ సభ్యులు ర్యాలీలో ప్రతి సంఘం నుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, టిపిబిఒ దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, సిబ్బంది రాజేందర్, కుమార్, ఉస్మాన్ పాషా, సంతోష్, పోడేటి రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

◆ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చేతుల మీదుగా

**(హైదరాబాద్ ) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ లో ఈనెల 19,20, 21 తేదీల్లో నిర్వహించబోయే ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ మరియు నిజామాబాద్ జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఈరోజు ఆలయ ఫౌండేషన్ బసంత్ నగర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. తన తండ్రి కీర్తిశేషులు స్వర్గీయ పరికిపండ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థం నిర్వహించబోతున్న ఈ పోటీల్లో విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ కెరీర్ అభివృద్ధిలో విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని విద్యార్థులు ఆటపాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కూడా కలగడంతో అన్ని రంగాల్లో యువతరం ముందడుగు వేస్తుందన్నారు. గెలుపోటములు ముఖ్యం కాదని ప్రతి ఈవెంట్లో పోటీ చేసే తత్వాన్ని ముందుగా యువతరం అలవర్చుకోవాలని ఓడిపోయినంత మాత్రాన కృంగిపోకూడదని.. విన్నింగ్ ఇస్ నాట్ ఇంపార్టెంట్ బట్ పార్టిసిపేషన్ ఇస్ వెరీ వెరీ ఇంపార్టెంట్ అని చెప్తూ ఆ ఓటమిలో నుండి నేర్చుకున్న పాఠాలతోటి విజయ శిఖరాలు అందుకోవచ్చని తాను కూడా అట్టడుగు స్థాయి నుండే వచ్చానని చదువుతోపాటు తాను అన్ని రకాల క్రీడల్లో రాణించేవాడినని గత అనుభవాలను చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ మూగల మహేష్, ఉమేశ్వర్, రామంచ తిరుపతి, ఈర్ల శ్రీనివాస్, కొంకటి లక్ష్మణ్, సిద్ధార్థ, ఆవునూరిసుమన్, రాంబాబు, కన్నం తిరుపతి, ఓదెల మండలం ఇంచార్జ్ ఉప్పుల శ్రీనివాస్, బాబురావు, సుంకరి తిరుపతి,రాజేశం( రిటైర్డ్ ఎంఈఓ ) తదితరులు పాల్గొన్నారు.





# బడిబాట అనంతరమే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలి

◆ ఉపాధ్యాయ సంఘ నాయకులు నూతి మల్లన్న

**ధర్మారం, మే, 31 :** బడిబాట అనంతరమే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని, ఉపాధ్యాయ సంఘ నాయకులు నూతి మల్లన్న అన్నారు. బడి బాట అనంతరం జూన్ నెలాఖరు తర్వాతనే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను చేపట్టితే ప్రభుత్వ పాఠశాలలకు మేలు జరుగుతుందని ప్రాథమిక పాఠశాలల సంఘం రాష్ట్ర నాయకులు నూతి మల్లన్న ఒక ప్రకటనలో తెలియజేసారు. అశాస్త్రీయమైన సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపి వేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంచేయుటకు ప్రభుత్వం సహకరించాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన సర్దుబాటు ఉత్తర్వులను సమీక్షా చేసి ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకొని క్షేత్రస్థాయిలో పాఠశాలల పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. జూన్ 6 వ తేది నుండి మొదలయ్యే బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని ఈ ముఖ్యమైన సమయంలో గత విద్యాసంవత్సరం లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయటం శ్రేయస్కారం కాదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందని విద్యార్థుల సంఖ్య 10 వరకు 1 టీచర్ ,60 వరకు 2 టీచర్లు అనే నిబంధనతో ప్రాథమిక పాఠశాలలు ఏ విధంగా బలోపేతం చేయవచ్చో అధికారులే సూచించాలన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య ను దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లుగా బావించవలిసి వస్తుందనీ ప్రాథమిక పాఠశాలలకు సంఖ్యతో సంబంధం లేకుండా 50 లోపు విద్యార్థులు ఉన్న స్కూల్స్ కు ముగ్గురు ఉపాధ్యాయులను 50 నుండి 100 వరకు ఉన్న స్కూల్స్ కు ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయిస్తూ ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ ఎం పోస్టును మంజూరు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలకైనా ప్రాథమిక పాఠశాలల కైనా ఒకే విధమైన విధివిధానాలు ఉండాలి. ప్రాథమిక పాఠశాలల పట్ల వివక్ష చూపే విధంగా ఉండరాదనీ,. ప్రాథమిక పాఠశాలలకు ఈ ఉత్తర్వుల అమలు ఎంత మాత్రము సమంజసం కాదని అన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్..

**జమ్మికుంట మే 31 :** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ గత అయిదు రోజుల క్రితం గుండెపోటుతో చనిపోయిన పులాల కుమార్ కుటుంబ సభ్యులను జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు పరామర్శించారు. కుమార్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుమార్ చనిపోవటం చాలా బాధాకరం అని తెలిపారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోగం వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## సి.ఆ.సం ఏరియా అధ్యక్షులుగా రాముడు ఎంపిక

**యైటింక్లయిన్ కాలని. :** కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సిఎంఓఏఐ) సింగరేణి అధికారుల సంఘం రామగుండం రెండవ ఏరియా అధ్యక్షులుగా, ఏరియా ఎస్ఒ టు జీఎం ఎం. రాముడు ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన ఏరియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో రాముడు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని, అలాగే కార్యదర్శిగా సంజీవ్, సహాయ కోశాధికారిగా భాస్కర్ రెడ్డి ఎంపికైనట్లు ప్రతినిధులు వివరించారు.



# వర్షా కాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వంద రోజుల కార్యాచరణ

◆ ప్రతి శుక్రవారం డ్రై డే... ఫ్రై డే చేపట్టడం ◆ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె అరుణ శ్రీ

**గోదావరి ఖని టౌన్ :** జూన్ 2 నుండి ప్రారంభం కానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు వంద రోజుల పాటు చేపట్టనున్న వివిధ కార్యకలాపాలపై శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వరదలు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన పారిశుద్ధ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా చెత్త సేకరించడం, ప్రజా మరుగు దొడ్లు పరిశుభ్రంగా ఉంచడం , ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రై డే చేపట్టడం, చెత్త నిలువ వుండే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయించడం, నాలాల్లో పూడిక తీత, మొక్కలు నాటడం, శిథిలావస్థలో ఉన్న కట్టడాల తొలగింపు, పైపుల ద్వారా సురక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా చూడడం తదితర అంశాలకు ఈ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికాలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నగర పాలక సంస్థ కు ఆదాయం పెంపొందించే చర్యలు చేపట్టడంలో భాగంగా అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్ లను, వాణిజ్య ఆస్తులను గుర్తించి పన్ను సవరింపు, లైసెన్స్ జారీ చర్యలు చేపట్టాలని అన్నారు. అర్హులను గుర్తించి కొత్త మహిళా స్వశక్తి సంఘాలను ఏర్పాటు చేయడం, బ్యాంకు లింకేజీ మంజూరు చేయడం, వీధి వ్యాపారులకు రుణాలు, వెండింగ్ జోన్‌లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల్లో స్వచ్ఛత పట్ల అవగాహన పెంపొందించేందుకు కళాజాతాల ప్రదర్శన, ర్యాలీలు తదితర అనేక ఐ ఇ సి కార్యకలాపాలు చేపట్టాలని అన్నారు. డివిజన్ లలో జరిగే ప్రతి కార్యక్రమంలో వార్డు అధికారులు భాగస్వాములు కావాలని అన్నారు. వంద రోజుల తరువాత నగరంలో మంచి మార్పు కనబడేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ, డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్,





డి ఇ లు హన్మంత రావు నాయక్, షాభాజ్, జమీల్, ఆర్ ఓ ఆంజనేయులు, టి పి ఓ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ మెప్మా డి ఎం సి మౌనిక, సి ఓ లు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వార్డు అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు , జవాన్లు పాల్గొన్నారు .

# దళిత గిరిజన ఆదివాసి జెఏసి కరపత్రం ఆవిష్కరణ

## - అభయ హస్తం ఇస్తేనే కాంగ్రెస్ తో దోస్తీ - లేకుంటే కుస్తీ



**పెద్దపల్లి ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో డాక్టర్ అంబేద్కర్ పేరున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని చెప్పిన హామీని స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు చేస్తే కాంగ్రెస్ తో దోస్తీ చేస్తామని లేకుంటే కుస్తీ తప్పదని దళిత, గిరిజన, ఆదివాసీ జెఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం జూన్ 26న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మధ్యాహ్నం 2 గంటల నుండి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శనివారం హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్ని, ముత్యపాగ నర్సింగ్ రావ్, సన్ని, కండెల వెంకటేష్, భాదన రఘు, పినపాటి రజని, మారుమళ్ళ మల్లేష్, జవ్వాజి వెంకటేష్ ప్రసాద్, బుల్లెట్ సుజీత్ రావణ్ మేకల, కొంగరీ ముఖేష్, దండు వినోద్ కుమార్, విజయ లక్ష్మీ, పినపాటి మధురిమ, మడిపల్లి మొగిలి, బోసెల్లి సురేష్, తగరం శ్రీనివాస్, జగన్నాథం శేఖర్, మడిపల్లి చరణ్ కుమార్, సిలుముల శ్రీనివాస్, కాంపెల్లి నవీన్, కందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రజల్లో స్ఫూర్తి నింపుతున్న సీనియర్ జర్నలిస్ట్

## - 40వసారి రక్తదానం చేసిన బెజ్జంకి నరేష్

**పెద్దపల్లి ప్రతినిధి :** రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి అంటూ రక్తదాతలను తయారు చేయడమే అతడి లక్ష్యం..వృత్తి జర్నలిజమే అయినా ప్రవృత్తి మాత్రం ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం.. చేయించడం..ఇదీ పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ)రాష్ట్ర సహనిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ సేవా దృక్పథం.. అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరమని తెలియగానే అర్ధరాత్రి 12గంటలకు నగునూరు వద్ద గల ప్రతిమ ఆసుపత్రికి వెళ్ళిమరీ రక్తదానం చేసి తన ఉద్దేశ్యాన్ని చాటిచెప్పారు. 40వసారి రక్తదానం చేసిన నరేష్ ను పెద్దపల్లి ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంథని నర్సింగ్ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ, బి2 ఫౌండేషన్ పేరుతో 2004 నుండి సేవా కార్యక్రమాలు చేస్తూ అనేకమందికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. వ్యక్తిగతంగా 40సార్లు రక్తదానం చేయడమే కాకుండా, 662మందితో రక్తదానం చేయించడం మామూలు విషయం కాదన్నారు. రక్తదానం చేస్తే ప్రాణాలు పోతాయని అపోహలు కలిగిన ప్రజలను చైతన్యపరచడంలో నరేష్ విజయం సాధించారని, రక్తదానం చేయడంలో చూపిస్తున్న చొరవ నిజంగా అద్భుతమని నర్సింగ్ అన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




# పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు

## - అక్రమ రవాణా పాల్పడే వారి పై కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి ):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 7 న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్ దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహిస్తున్నారని, ఈ చెక్ పోస్టుల 24 గంటల పాటు పనిచేస్తాయని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారని వివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. మరియు పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆవిర్భావదిన వేడుకలు అట్టహాసంగా జరగాలి

## - సింగరేణి "సేవా" అధ్యక్షురాలు వనజా వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలని. :** జూన్.2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, సింగరేణి రామగుండం రెండవ ఏరియా సేవా అధ్యక్షురాలు బి. వనజా వెంకటయ్య అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక సిఈఆర్ క్లబ్ లో జరిగిన ఏరియా సేవా సమితి సభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో, సింగరేణి యాజమాన్యం పక్షాన ఏరియా సేవా సమితి పక్షాన వేడుకలు అట్టహాసంగా నిర్వహించేందుకు సభ్యులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సిఈఆర్ క్లబ్ లో ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించే ప్రదాన వేడుకల్లో మహిళలచే కోలాటం, మహిళలచే తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో ఏరియా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, పాలు పంచుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డివైపిఎం శ్యామ్ ప్రసాద్, లేడీస్ క్లబ్ సభ్యులు లీలావతి రాముడు, కవితా అనిల్ కుమార్, శారధ మాధవ రావ్ 8వ, పోతన కాలనీ మహిళలు, ఫాకల్టీ సభ్యులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ సహకారానికి ప్రభుత్వం కృషి

## - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి



**శంకరపట్నం, :** పేదల సొంతింటి కళ సహకారానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఇస్తుందని హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి అన్నారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గద్దపాక, కాచాపూర్, కన్నాపూర్, చింతగుట్ట, అంబాల్పూర్, కరీంపేట్ గ్రామాలలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, నాంపల్లి తిరుపతి ఆయా గ్రామాల కార్యదర్శులు, పార్టీ నాయకులతో కలిసి శనివారం ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. గ్రామస్తుల ముందే ఇండ్లకు ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తున్నామని నేతలు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

## - కనకం విద్యా సాగర్



**మానకొండూర్,:** మంత్రి వర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు చోటు కల్పించాలని కోరుతూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కనకం విద్యాసాగర్ ప్రకటనను విడుదల చేశారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మాల సామాజిక వర్గానికి పెద్ద పీట వేసి సుద్దాల దేవయ్యకు మంత్రి పదవి ఇవ్వగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా మాల సామాజిక వర్గానికే చెందిన కొప్పుల ఈశ్వర్ కు చోటు ఇచ్చారని ఆరోపించారు.ఇకనైనా ఎమ్మెల్యే కవ్వంపెల్లికి మంత్రి వర్గంలో చోటిచ్చి మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విద్యా సాగర్ విజ్ఞప్తి చేశారు.

# గాయపడిన కార్యకర్తకు పరామర్శ

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మారం, మే, 31 :** ధర్మారం మండల కేంద్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైసింగ్ కార్యదర్శి, మండల అధ్యక్షులు గౌర్రెల కాపారుల సంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ మహేందర్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడీ చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న విషయం తెలుసుకునీ ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీనాయకులు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పట్టుబడిన 10 వాహనాలు జూన్ 4న వేలం

## - పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వివిధ కేసులలో పట్టుబడిన 10 వాహనాలను జూన్ 4న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ బండారికుంట లో వేలం వేస్తున్నట్లు పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో టివిఎస్ స్టార్ సిటీ, టాటా సుమో, టి.వి.ఎస్ ఎక్సెల్, హీరో గ్లామర్, హెూండా యాక్టివా, హెూండా షైన్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, హీరో హెూండా ప్యాషన్ ప్లస్, హెూండా ప్యాషన్ ప్లస్, టీవీఎస్ ఎక్సెల్, టీవీఎస్ సుజుకి మ్యాక్స్ వంటి వాహనాలు స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు జూన్ 4న ఉదయం 10 గంటల లోగా ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం జూన్ 4న ఉదయం 11 గంటలకు జరుగుతుందని , మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళలో మద్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి అందరూ హాజరు కావాలని..

## - మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్



**శామీర్ పేట కలెక్టరేట్, మే 31 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి అందరూ హాజరు కావాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్ పిలుపునిచ్చారు. శనివారం జూన్ 2న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా లో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగే వేడుకలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉపన్యసించి, అవార్డులు సైతం ప్రధానం చేస్తారు. మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరిగే వేడుకలకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ప్రజలు, రాజకీయ నాయకులు, సీనియర్ సిటిజన్స్ అందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# ముత్యాల పోచమ్మకు బంగారు ముక్కుపుడక బహూకరణ



**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాకేంద్రంలోని ప్రముఖ గ్రామదేవత ఆలయమైన ముత్యాలపోచమ్మ తల్లికి భక్తులు బంగారు ముక్కుపుడకను అందించి అలంకరించారు. పట్టణానికి చెందిన కూరగాయల మార్కెట్ వ్యాపారి మల్లంపల్లి అంజలి శ్రీనివాస్ దంపతులు శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం అమ్మవారికి ముక్కుపుడకను బహుకరించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా అమ్మవారిని భక్తితో కొలుస్తున్నామని, తమకు అన్నివేళలా ఆశిస్సులు అందిస్తూ మాకు తోడుగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, ఇరువురు దంపతులను ఆలయ పెద్దలు శ్రీపతి సత్తయ్య, మంథని నర్సింగ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండి అనిల్, దేవనంది సంతోష్ పటేల్, రాజుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు

## - కన్నూరి బుచ్చమ్మ చూపు సజీవం...



**జమ్మికుంట, మే 31:** కన్నూరి బుచ్చమ్మ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు 27.5.2025 రోజున మృతి చెందారు. ఇంతటి బాధాకర సమయంలో సైతం చూపులేని కుటుంబాల్లో వెలుగు నింపాలనే ఆలోచనతో వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం గొప్ప విషయం. కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు నేత్రదానంపై అవగాహనతో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు నేత్రాలను ఇచ్చి చూపును ప్రసాదించింది భర్త కన్నూరి మదనయ్య, కుమారులు మొగిలి, కోటేశ్వర్, సదానందం, కుమార్తె స్వరూపు మరియు బంధు మిత్రులను స్థానిక ప్రజలు, ఐ ఇన్స్టిట్యూట్ వారు అభినందించారు. ఈ సందర్భంగా ఐ ఇన్స్టిట్యూట్ వారు మాట్లాడుతూ ఇంతటి దుఃఖ సమయంలో సైతం కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు మంచి ఉద్దేశంతో పలువురి కుటుంబాల్లో వెలుగు నింపాలనే ఆలోచనతో ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. కన్నురి బుచ్చమ్మ కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు రావడం వల్ల అందుల జీవితాల్లో వెలుగు చిగురిస్తుందని అన్నారు. కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి...



**వీణవంక మే 31 :** వీణవంక మండల కేంద్రంలో బొమ్మ సరోజన – అశోక్ గౌడ్ ల కూతురు శిరీష – మహేష్ వివాహని హాజరై యూప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, సమిడ్ల చిట్టీ,మర్రి రవి, అప్పని కొమురయ్య, దసారపు లోకేష్, చెందు, వంశీకృష్ణ, తోట్ల రాకేష్, మెడ్ దుల నాగరాజు, తాళ్లపెల్లి కుమారస్వామి, కోరే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ కేసులో 40 వేల రూపాయల జరిమానా



**ముత్తారం.మే.31.:** మల్హార్ రావు మండలం ఆడ్వాలపల్లి (గాదంపల్లి) గ్రామానికి చెందిన బానోతు రాజశేఖర్ బైండోవర్ కేసులో 40 వేల రూపాయల జరిమానా కట్టినట్లు మంథని ఎక్సైజ్ సీఐ రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో బానోతు రాజశేఖర్ ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి,అడవి శ్రీరాంపూర్ గ్రామాలకు నాటు సారాయి రవాణా చేస్తూ పలుమార్లు పట్టుబడి అతనిపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.తదుపరి ముత్తారం తహసీల్దార్ ఎదుట ఒక సంవత్సర కాలం పాటు ఒకలక్ష రూపాయలకు బైండోవర్ చేశారు.అయినప్పటికీ బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మరల నాటు సారాయి రవాణా కేసులో పట్టుబడినందుకు 40 వేల రూపాయల జరిమానాను విధించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా సిఐ రాకేష్ మాట్లాడుతూఎవరైనానాటు సారా విక్రయించిన,రవాణా చేసిన,తయారు చేసినఅట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైసాయి కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న

# మారణకాండను నిలిపివేయాలి

**• చిందిన రక్తం నుండి పుట్టింది ఎర్ర జెండా • ఎర్ర జెండాను అంతం చేయడం ఎవరి తరం కాదు • సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం**

**కోల్ సిటీ :** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మారణ హెూమాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద ప్రజల ఆకలి పోరాటం నుండి ప్రజలు చిందించిన రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా అని ఎర్రజెండను అంతం చేయడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ లెనిన్ నగర్ శాఖ 28వ డివిజన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో లెనిన్ నగర్ ను ఏర్పాటు చేసి డివిజన్లో నెలకొన్న అనేక సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో సిపిఐ కి ఉందని ఆయన అన్నారు గత ఎన్నికల్లో 28వ డివిజన్ నుండి పోటీ సీపీఐ పోటీ చేసి స్వల్ప ఓట్ల తో ఓడిపోయే ఓడిపోవడం జరిగిందని ఈసారి 28వ డివిజన్లో అందరూ సమిష్టిగా పనిచేసే సిపిఐ ని గెలిపించుకోవాలని ఆయన కోరారు రామగుండం నగర పరిధిలో ప్రజా సమస్యలపై పోరాడడంలో పార్టీ ఇచ్చిన పిలుపుల్లో లెనిన్ నగర్ శాఖ నాయకులు ముందు ఉంటారని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. అలాగే సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్ మాట్లాడుతూ గతంలో మంచినీటి పెద్దడిని వివరించాలని అదేవిధంగా డ్రైనేజీ రోడ్లు నిర్మించాలని తరపున పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు స్వల్ప ఓట్ల తో ఓడిపోయిన ఇక్కడ ప్రజల్లో అభిమానం అలాగే ఉందని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐని ఈ డివిజన్ నుండి గెలిపించాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తూ పార్టీ నాయకులకు అనేక సూచనలు సలహాలు




ఇస్తూ వాటిని ప్రాంతంలో ముందుకు నడిపిస్తున్న కామ్రేడ్ ఆసాల మధునయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ మహాసభలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, మర్కా పూరి సూర్య,రేణిగుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేష్, టి రమేష్ కుమార్, అసాల రమ,వై లెనిన్,చిలుముల రాజయ్య ,అసాల నవీన్, శనిగరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ 28వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సిరిసిల్ల మల్లేష్ సహాయ కార్యదర్శి గా తాళ్లపల్లి సురేందర్, కోశాధికారిగా బూడిద మల్లేష్ తో పాటు 21 మంది కౌన్సిల్ సభ్యులను 9 మంది కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నారు.

# స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీ విశేష స్పందన...






**జమ్మికుంట మే 31 :** జమ్మికుంట పట్టణంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం నిర్వహించి, మొదటి విడత ఔషధం 6 నెలల వయసు నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం జమ్మికుంట లో స్వర్ణామృత ప్రాశన ఔషధం ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడుతుంది, కోపాన్ని తగ్గిస్తుంది, కావున జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులకు ఈ సదవకాశాన్ని వినియోగించగలరని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతంరావు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా,డింగరి హరికృష్ణమాచార్యులు, పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ సి. హెచ్.ఓ. రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కంపెనీల చేతుల్లో కీలుబొమ్మగా మారిన మోడీ ప్రభుత్వం

**• కార్మికులకు తీరని అన్యాయం చేసేందుకే లేబర్ కోడ్స్ • పోరాటానికి సిద్ధం కావాలని టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పిలుపు**

**కోల్ సిటీ :** సిరిసిల్లలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాజన్నసిరిసిల్ల జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ మహాసభకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం హాజరై మాట్లాడుతూలి దేశంలో 43 కోట్ల మంది సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు తీరని అన్యాయం చేసేందుకు ఢిల్లీ నగరంలో కూర్చున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ లేబర్ కోడ్స్ ను ప్రవేశపెట్టింది. లేబర్ కోడ్స్ అమలుతో సరళ హక్కులు కోల్పోయి యజమానుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నారు. బడా పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ కంపెనీలకు నేడున్న కార్మిక చట్టాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లాభాలు తగ్గుతున్నాయని ఇలా కోరలు లేని పాముల చట్టాలను తయారు చేశారు. కోట్లాదిమంది కి రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను సమూలంగా మార్చి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుంటున్నాది. కార్పొరేట్ శక్తుల చేతుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారింది ఈ స్థితిలో కార్మిక వర్గ చైతన్యాన్ని పెంపొందించుకొని వ్యవస్థ మార్పు కై కీలకమైన పాత్ర పోషించాల్సిన బాధ్యత భారత కార్మిక వర్గం పై ఉన్నది. కార్మిక వర్గాన్ని మరింతగా సంఘటిత పరిచి బలమైన కార్మిక ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు కార్మికులంతా మహా పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ




కార్యక్రమంలో టియుసిఐ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జిందం రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నందిరామయ్య, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టియుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, ఉమ్మడి జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరెల్లి భీమయ్య రాధక్క మల్లయ్య ఎండి జహీర్ లక్ష్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల వైద్యాధికారి




**ముత్తారం.మే.31.:** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ప్రజలచే ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్రావు మాట్లాడుతూ పొగాకుతో అనుసంధానం అయినా పాన్ మసాలాలు, తంబాకు, సిగరెట్లు వాడడం వల్ల త్రోట్ క్యాన్సర్ గాని లంగ్ క్యాన్సర్ గాని వివిధ రకములైన జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, ఎంఎల్ హెచ్పిలు లావణ్య, దీప్తి, ఏఎన్ఎంలు స్రవంతి, సునీత, కళావతి, దుర్గమ్మ, పుష్పలత,ఆశా వర్కర్స్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**ధర్మపురి, మే 31, :** మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పరామర్శించారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కెనపెల్లి సునీల్ గుండె పోటుతో మరణించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో ప్రభుత్వ విప్ అడ్లూరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు ఏవిధంగా నిర్వహించాలనే ప్రక్రియను ప్రణాళిక..

- రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామంలో ఒకరోజు ముందుగానే గ్రామ ప్రజలకు తెలియజేయాలని..
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి





**శామీర్ పేట కలెక్టరేట్, మే 31:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో జూన్ 3 నుండి జరిగే గ్రామ రెవెన్యూ సదస్సుల పై డిఆర్ఓలతో కలిసి అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సలహాలను సూచనలను అందించారు. శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో అదనపు కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా నిర్వహించాలనే ప్రక్రియను వివరంగా తెలియజేసారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామంలో ఒకరోజు ముందుగానే గ్రామ ప్రజలకు తెలియజేయాలని, వారి అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల కాపీలను అందుబాటులో ఉంచుకునేలా తెలపాలని సూచించారు. ఏవిధమైన అర్జీ అనే అంశాన్ని అర్జీల ఫారంలలో నిర్దేశిత కాలమ్ లలో తప్పనిసరిగా కోడ్ చేయాలన్నారు. కేటగిరిల వారిగా అంశాలను పరిశీలించి అర్జీలను వెంట వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ల్యాప్ టాప్ లు, స్టేషనరీ, ప్రింటర్లను, త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సరిపడా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీలలో సర్వే నంబర్లను, భూ విస్తీర్ణం, ఏ విధంగా సంక్రమించింది అనే భూ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అర్జీలను ముందుగా ధరణీలో ఉన్నదా లేదా అనే అంశాన్ని ముందుగా పరిశీలించాలన్నారు. అర్జీలకు అవసరమైన రసీదులను దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అవసరమైన మేరకు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సదస్సులో వచ్చిన దరఖాస్తుల పై నివేదిక తప్పనిసరిగా అందించాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కూడా గుర్తించి వాటిని ప్రభుత్వ పరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ఏవైన సందేహాలుంటే ఆర్డిఓలను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

- ఆర్జీ-త్రీ, ఎపిఎ జియం కొలిపాక నాగేశ్వరరావు





**రామగిరి మే 31:-** సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక విటిసి లోని స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్, డిటిపి నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లను అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో సుమారు 38 కోర్సు లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం లు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు బెంజిమెన్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు



**గుండాల మే 31:** జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆదేశాల మేరకు ఆలేరు న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో, 'నో టొబాకో డే కార్యక్రమం మండల కేంద్రంలోని వెల్మజాల గ్రామంలో నిర్వహించారు. ఇ కార్యక్రమం లో ప్యారాలిగల్ వాలంటీర్, నీరటి. పురుషోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పొగాకు వినియోగం వివిధ రకాలుగా ఉంటుంది అని, సిగరెట్. బీడీ .చుట్ట . హుక్కా, పైప్ ,వేపింగ్ ,లాంటివి పొగపీల్చేవి. వీటికి తోడు జార్ద, ఖైని, నమేలే వాటి ద్వారా పొగాకులో ఉండే పోలోనియం, బెంజిన్ ,ఫార్మాలిడిహైడ్, వినైల్ క్లోరైడ్ , విష పదార్థాల ద్వారా మానవుని మనుగడకే ప్రమాదంగా మారిందని ఇవే కాకుండా ఎన్నో రకాల క్యాన్సర్లు వస్తున్నాయి. నోటి ద్వారా పొగ పీల్చే పొగాకు తోటి నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ,వచ్చే అవకాశం ఉందని .పెద్ద పేగు క్యాన్సర్, బ్లాడర్ క్యాన్సర్, వచ్చే అవకాశం ఉంది. కాబట్టి పొగాకు త్రాగడం హానికరం అన్నారు. పొగాకు తాగే వారికే కాకుండా, పక్కన ఉన్నవారికి కూడా సంక్రమిస్తుంది . పొగ పీల్చడం ద్వారా పళ్ళు ,గోళ్ళు పచ్చ పడతాయి. కాబట్టి పొగాకును నివారించాలిఅని తెలుపుతూ పరిశోధనలో పొగాకు స్మోకింగ్, వల్ల ప్రతి ఏడాది దాదాపుగా 34 వేల మంది ఊపిరితిత్తుల క్యాన్సర్, తోను 46 వేల మంది గుండె జబ్బులతోనూ, మృత్యువాత పడుతున్నారని తేలింది .ఇవే కాకుండా పొగ తాగని ఇతర కుటుంబ సభ్యుల కూడా అస్తమా, నిమోనియా, తలనొప్పి, దగ్గు, వంటి అనారోగ్యాలు కలుగుతున్నాయని స్పష్టమైంది. కాబట్టి పొగ తాగకూడదు, పీల్చకూడదు. సిగరెట్ ,చుట్ట ,బీడీ, ఆషికి, గుట్కా, తంబాకు ,జోడబాయ్, మానివేసి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, అని అన్నారు అందుకే ఇకనుండి పొగ తాగడమే కాదుబి పొగాకును ఏ రూపంలో వినియోగిస్తున్న మానేయటమే మంచిదని తెలిపారు .ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు సంధ్యారాణి, మమత ,ధనలక్ష్మి, రేణుక, జయమ్మ ,వినోద, మాధవి, రజిని ,పుష్ప ,పావని ,సుజాత, మాలతి ,అరుణ, బాలమ్మ, కౌసల్య ,భాగ్య ,సువర్ణ ,స్వప్న, దేవమణి ,కావ్య శ్రీ ,మంజుల, ముత్తయ్య ,యాదయ్య, లింగయ్య ,అంజయ్య ,ప్రశాంత్, రాములు వివిధ గ్రామ ప్రజలుపాల్గొని ర్యాలీ నిర్వహించారు

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు..

- తుంకుంట మున్సిపల్ టిపిఓ శ్రీధర్



**శామీర్ పేట, మే 31 :** అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై నార్త్ పార్ అవెన్యూ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైడ్రాకు ఫిర్యాదు చేయగా.. మున్సిపల్ టి పి ఓ శ్రీధర్ స్పందించి మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలు జెసిబి మిషన్ సహాయంతో తొలగించారు. శనివారం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలో నార్త్ పార్క్ వెంచర్లో 30 ఫీట్ల వెడల్పు గల రోడ్డు, 2200 గజాల పార్కు స్థలం, 4 ఫ్లాట్లను కొందరు అక్రమంగా కబ్జా చేసి ఇంటి నిర్మాణం, ప్రహరీ గోడ ఏర్పాటు చేశారు. టిపిఓ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇకపై అక్రమ నిర్మాణాలు చేపడతాయి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టగా మారిన పొట్టకు ఛూమంత్రం.. సరిగ్గా ఆ సమయంలో తాగారంటే వెన్నలా కరగాల్సిందే..

యాపిల్ సైడర్ వెనిగర్‌లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మీరు దీన్ని నీటిలో కలిపి ప్రతిరోజూ తాగితే, బరువు తగ్గడంతోపాటు అనేక తీవ్రమైన వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కొంచెం గోరు వెచ్చని నీటిలో ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలు, ఎప్పుడు తాగితే మంచిది అనే విషయాలను ఇప్పుడు తెలుసుకోండి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాపిల్ వెనిగర్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రమాదకరమైన బ్యాక్టీరియా నుంచి శరీరాన్ని దూరంగా ఉంచుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది: రీసెర్చ్‌గేట్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. యాపిల్ సైడర్ వెనిగర్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ గ్లైసెమిక్ ఎఫెక్ట్, యాంటీ డయాబెటిక్ లక్షణాలు దీనికి కారణం.. జీర్ణక్రియ సమస్యల నుంచి ఉపశమనం: యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సులభం అవుతుంది. ఇది అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యల నుంచి కూడా ఉపశమనం అందిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది: ఆపిల్ సైడర్ వెనిగర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా మేలు చేస్తుంది: యాపిల్ వెనిగర్ ఊబకాయాన్ని తగ్గించడంలో ప్రయోజనకరంగా పరిగణిస్తారు. హార్వర్డ్ హెల్త్ ప్రకారం, 2009లో 175 మందిపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, 3 వారాల పాటు 1-2 టీస్పూన్ల వెనిగర్‌ను తీసుకునే వ్యక్తులు 2-4 పౌండ్ల బరువును తగ్గారని కనుగొన్నారు. ఈ సమయంలో తీసుకోవడం వల్ల వేలు జరుగుతుంది.. 1-2 టీస్పూన్ల యాపిల్ వెనిగర్‌ను నీటిలో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తాగడం చాలా ప్రయోజనకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

## మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి




నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇదిచెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాలఅలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# స్పోర్ట్స్

## ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర



2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్– 2కు అర్హత సాధించింది. ముల్లాన్?పుర్ వేదికగా శుక్రవారం గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్? మ్యాచ్?లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్?ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్? టైమ్?కు బంతినిచ్చాడు. తన బౌలింగ్?లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తైయ్యే వరకు మ్యాచ్ ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను. తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్?తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్?లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్?లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్?లో గుజరాత్?కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్? ఓ లైవ్ స్ట్రీమింగ్? ప్లాట్?ఫామ్?తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్?లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది.? నాలుగో బంతికి సూపర్ యార్కర్?తో వాషింగ్టన్ సుందర్?ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్?లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్?లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్?లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్?– 2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్?తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్?లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్?కు అర్హత సాధిస్తుంది.

## కేఎల్ రాహుల్‌పై అంబటి రాయుడు ప్రశంసల జల్లు

### అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని ప్రశంసా

టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని కొనియాడాడు. ఒత్తిడిని అధిగమిస్తూ అతను ఆడిన తీరు అమోఘమని రాయుడు ప్రశంసించాడు. ఆస్ట్రేలియాతోనే జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో రాహుల్ చేసిన తప్పిదానికి తాజా ఇన్నింగ్స్ పరిహారమని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన సెమీఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్ చేరిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్(34 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీతో కలిసి తీవ్ర ఒత్తిడిలో రాహుల్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆఖరి వరకు క్రీజులో నిల్చొని భారీ సిక్సర్‌తో భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. అయితే ఇదే ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో కేఎల్ రాహుల్(107 బంతుల్లో 66) జిడ్డు బ్యాటింగ్‌తో టీమిండియా ఓటమికి కారణమయ్యాడు. దాంతో అప్పట్లో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పటికీ కేఎల్ రాహుల్ క్రీజులో ఉంటే అభిమానులు భయపడుతారు. అంతలా ఈ ఇన్నింగ్స్ అతని బ్యాటింగ్‌పై ప్రభావం చూపింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాయుడు.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కేఎల్ రాహుల్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడు. ఎందుకంటే నెంబర్ 6లో ఆడటం అతనికి అలవాటు కాదు. కానీ అపారమైన పరిణితి కనబరుస్తూ ఒత్తిడిని అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. అతను తీసుకున్న రిస్క్.. ఆడిన షాట్స్ అమోఘం. ఒత్తిడి మొత్తాన్ని అతనే భరిస్తూ.. విరాట్ కోహ్లీకి స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో రాహుల్ చేసిన తప్పిదానికి తాజా ఇన్నింగ్స్‌తో విముక్తి లభించిందనుకుంటున్నా. ఆ తప్పిదాన్ని అతను మనసులోనే ఉంచుకొని.. చక్కగా సరిదిద్దుకున్నాడు. ఫైనల్లోనూ అతను ఇదే తరహా ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నా.జట్టులోని ప్రతీ ఒక్కరికి ఒంటి చేత్తో మ్యాచ్‌ను గెలిపించే సామర్థ్యం ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం. అందరూ తీవ్ర ఒత్తిడిలో అద్భుతంగా రాణిస్తూ టీమిండియాకు విజయాలు అందిస్తున్నారు. అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీతో కలిసి ఈ రోజు బాధ్యత తీసుకున్నారు. ప్రతీ ప్లేయర్ తాము ఓ మ్యాచ్ విన్నర్ అనే విషయాన్ని రుజువు చేసుకున్నారు. ఇలాంటి ఆటగాళ్లు జట్టులో ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు.

## ఇండియన్ టాప్ కెప్టెన్‌గా రోహిత్ రికార్డు..

### చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరికతో అరుదైన ఘనత



భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డులకెక్కాడు. టీమిండియాను నాలుగు రకాల ఐసీసీ టోర్నీ ఫైనల్ కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా ఘనత వహించాడు. 2022 ఫిబ్రవరిలో సారథిగా పగ్గాలు చేపట్టిన రోహిత్.. ఈ మూడేళ్లలో అనితర సాధ్యమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ కు భారత్ ను చేర్చి, తొలి ఐసీసీ టోర్నీ ఫైనల్ ఘనతను సాధించాడు. అదే ఏడాది సొంతగడ్డపై జరిగిన 2023 వన్డే ప్రపంచకప్ లో అజేయంగా నిలిపి, ఫైనల్ కు చేర్చాడు. ఇక తర్వాత ఏడాది వెస్టిండీస్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లోనూ ఫైనల్లో స్థానం సంపాదించేలా పావులు కదిపాడు. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ఆస్ట్రేలియాను నాలుగు వికెట్లతో ఓడించి, తన కెప్టెన్సీలో నాలుగో ఐసీసీ టైటిల్ పోరుకు భారత్ అర్హత సాధించేలా చేశాడు. అయితే ఇందులో టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో 209 పరుగులతో, వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆరు వికెట్లతో ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. అయితే టీ20 ప్రపంచప్ ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి 2007 తర్వాత టీమిండియా రెండోసారి టైటిల్ లిఫ్ట్ చేసేలా తన నాయకత్వ ప్రతిభ చాటాడు. గతంలో మూడు ఐసీసీ టోర్నీ ఫైనల్స్ కు చేర్చిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లలో భారత్ ను ఫైనల్ కు చేర్చాడు. అయితే అన్ని టోర్నీలలో భారత్ విజేతగా నిలిచింది. గతేడాదే ఈ ఫైనల్ చేరిక ఘనతను రోహిత్ సమం చేయగా, తాజాగా ఆ రికార్డును బద్దలు కొట్టి టీమిండియా తరపున మేటీ కెప్టెన్ గా ఎదిగాడు. ఇక ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను దుబాయ్ వేదికగా భారత్ ఆడుతుంది. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో సెమీస్ లాహోర్ లో జరుగుతుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో టీమిండియాతో తలపడుతుంది. మంగళవారం జరిగిన సెమీస్ మ్యాచ్ లో భారత్ కొన్ని ఘనతలు సాధించింది. తనకు కొరకరాని కొయ్యలా మారిన ఆసీస్ ను దాదాపు 14 ఏళ్ల తర్వాత నాకౌట్ లో మట్టి కరిపించింది. సొంతగడ్డపై 2011లో జరిగిన వన్డే ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆసీస్ ను ఓడించింది. అప్పుడు 261 పరుగుల టార్గెట్ ను ఛేదించి, కంగారూలను ఇంటిముఖం పట్టించింది. ఆ మ్యాచ్ లో పూర్తి చేసిన 261 పరుగుల టార్గెటే ఆసీస్ పై భారత్ కు అత్యధిక ఛేదన కావడం విశేషం. తాజాగా దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో 265 పరగుల టార్గెట్ ను ఛేదించి, నాకౌట్ లో ఆసీస్ పై తన రికార్డును మెరుగు పర్చుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటవగా.. మరో 11 బంతులు మిగిలి ఉండగానే 267–6 తో భారత్ విజయం సాధించింది. ఛేజ్ మాస్టర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (84) కీలక ఇన్నింగ్స్ తో ఛేజింగ్ లో తన ప్రతిభను మరోసారి చాటాడు.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ టాప్ 5లోకి విరాట్

### నాలుగో ర్యాంక్‌కు చేరుకున్న కోహ్లి

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సత్తా చాటాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణిస్తున్న విరాట్ ఒక స్థానం మెరుగుపర్చుకొని, నాలుగో ర్యాంక్?కు చేరుకున్నాడు. విరాట్ ప్రస్తుతం 747 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో ఉండగా, కెప్టెన్ రోహిత్ శర్మ రెండు ప్లేస్?లు పడిపోయి ఐదో ర్యాంక్?లో కొనసాగుతున్నాడు. యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అగ్ర స్థానం పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని ఎనిమిదో ప్లేస్ దక్కించుకున్నాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జర్దాన్ ఏకంగా 13 స్థానాలు ఎగబాకి టాప్–10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం ఇబ్రహీం 676 రేటింగ్స్?తో 10వ స్థానంలో కొనసాగుతున్నాడు.


## విరాట్ కోహ్లీ స్లెడ్జింగ్‌పై తీవ్ర దుమారం

### ఓవరాక్షన్ గా ఫీలౌతున్న అభిమానులు





ఎంతో కష్టపడి స్టార్ బ్యాటర్‌గా ఎదిగి భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి విరాట్ కోహ్లీ. ఆటపరంగా ఎలాంటి వంట పెట్టలేని క్రికెటర్ కోహ్లీ. కానీ ఆట కాకుండా మైదానంలో ఆడే సమయంలో సంబరాలు చేసుకోవడం ఒక్కోసారి శ్రుతిమించుతాయి. ఔటయిన ఆనందంలో.. గెలిచిన సంబరాల్లో కోహ్లీ ఒక్కోసారి చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. అలాంటి ప్రవర్తనతోనే తాజాగా మరో వివాదంలో కోహ్లీ చిక్కుకున్నాడు. ఓ యువ ఆటగాడిని స్లెడ్జింగ్‌కు పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది.ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్‌ను పూర్తిగా చిత్తుచేసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 8 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి సగర్వంగా ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. బౌలింగ్.. బ్యాటింగ్‌లో పూర్తిస్థాయిలో అదరగొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ గెలిచిన ఆనందంలో అందరూ ఉండగా విరాట్ కోహ్లీ మాత్రం వివాదంలో చిక్కుకున్నాడు.మొదటి ఇన్నింగ్స్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా 8వ స్థానంలో ముషీర్ ఖాన్ వచ్చాడు. క్రీజులోకి బ్యాటింగ్ సిద్ధమవుతున్న సమయంలో వెనుకాల కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ముషీర్ ఖాన్‌ను ఉద్దేశించి హావభావాలతోపాటు అతడు కొన్ని కామెంట్లు చేశాడు. సర్ఫరాజ్ ఖన్ సోదరుడు ముషీర్ ఖాన్ బ్యాటింగ్‌కు దిగాడు.స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముషీర్ ఖాన్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'యేతో పానీ పిలతా హై' అంటూ స్లెడ్జింగ్ చేశాడు. ఇతగాడు నీళ్లు అందిస్తాడని కామెంట్ చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. అలా అంటూనే నీళ్లు తాగిస్తాడు అని హావభావాలతో వివరించాడు. చేతితో నీళ్లు తాగుతాడని వ్యక్తపర్చాడు. యువ ఆటగాడిని చులకన చేయడం లైవ్‌లో రికార్డు అయ్యింది. ఆ క్లిప్‌లు వైరల్‌గా మారాయి. ఒక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇలా యువ ఆటగాడిని చులకన చేయడం తీవ్ర వివాదంగా మారింది. కష్టపడి కింద స్థాయి నుంచి వచ్చిన విరాట్ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెటర్‌గా ఎదిగాడు. గొప్ప ఆటగాడిగా.. కెప్టెన్‌గా రాణించిన విరాట్ కోహ్లీ ఇలా చేయడం సరికాదని నెటిజన్లు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోవాలని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ యాక్షన్ కారణంగానే బెంగళూరు జట్టుకు ఇంకా ఐపీఎల్ ట్రోఫీ రాలేదని విమర్శలు చేస్తున్నారు.



## కొన్ని తప్పిదాలే మా కొంప ముంచాయి

### ఓటమిపై గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ నాకౌట్ మ్యాచ్‌లో 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాజీ ఛాంపియన్ గుజరాత్‌ను 20 పరుగుల తేడాతో ఓడించింది. రెండో కప్ కొట్టాలన్న గుజరాత్ ఆశలకు ముంబై గండి కొట్టింది. దాదాపు 16 ఓవర్ల వరకు రేసులో ఉన్న గుజరాత్ టైటాన్స్ చివర్లో గాడి తప్పింది. జట్టు ఓటమిపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్ అనంతరం పలు విషయాలు చెప్పాడు. జీటీ ఓటమికి కారణాలపై మాట్లాడుతూ, 3 క్యాచ్‌లు వదిలేయడం వల్ల బౌలర్లకు ఫీల్డింగ్ నుండి ఎలాంటి హెల్ప్ లభించలేదు. దాంతో బౌలర్ల మనోస్థైర్యం దెబ్బతింది. వారు కట్టుదిట్టంగా బంతులేసినా, లైఫ్ దొరికిన బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టడం మాకు మైనస్ అయిందని గిల్ తెలిపాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపై స్పందించాడు. ఎలిమినేటర్ మ్యాచ్ అద్భుతంగా జరిగింది. మేం మంచి క్రికెట్ ఆడాము. నేటి మ్యాచ్‌లో చివరి 3–4 ఓవర్లు మాకు కలిసిరాలేదు. అయినప్పటికీ ఇది అద్భుతమైన మ్యాచ్. ఆరంభం నుంచి బాగానే ఆడి పరుగులు రాబట్టాం. కానీ ఫీల్డింగ్ లో 3 క్యాచ్‌లు వదిలేయడం బౌలర్ల లయను దెబ్బతీసింది. దాంతో ముంబై బ్యాటర్లను జీటీ బౌలర్లు నియంత్రించలేకపోయారు. ఛేజింగ్ చేయడానికి క్రీజులోకి దిగినప్పుడు స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడాలనుకున్నాం. అదే మా ముందున్న ఏకైక విషయం. సాయిసుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే చెప్పాం. ఆ ఇద్దరు ఆటగాళ్లు కూడా మ్యాచ్ గెలవడమే మా లక్ష్యం అన్నట్లు ఆడారు. సుందర్ విలువైన పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ ఔట్ కావడం మ్యాచ్ ను మలుపుతిప్పింది. ఆ తరువాత వేగంగా పరుగులు చేయకపోవడంతో లక్ష్యానికి దూరమయ్యాం. సాయి సుదర్శన్ ఈ సీజన్‌లో గుజరాత్‌కు అద్భుతంగా ఆడి విజయాలు అందించాడు. ఈ పిచ్‌లో 210 పరుగుల టార్గెట్ వరకు ఛేజ్ చేయవచ్చు. కానీ ఫీల్డింగ్ లో చేసిన పొరపాట్లే మ్యాచ్ ను దూరం చేశాయని' గిల్ అన్నాడు.గుజరాత్‌పై నెగ్గిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్–2కు ఎంటరైంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్, క్వాలిఫయర్ 1లో ఓటమి చెందిన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ముంబై, పంజాబ్ మధ్య జరిగే మ్యాచ్‌లో నెగ్గే జట్టు జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది.

## మాజీ స్టార్ క్రికెటర్ డేల్ స్టెయిన్ జోస్యం

దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ ఐపీఎల్ 2025 గురించి షాకింగ్ అంచనా వేశాడు. డేల్ స్టెయిన్ తన ఎక్స్ ఖాతాలో ఇలా రాసుకొచ్చాడు. "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది" అని రాసుకొచ్చాడు. డేల్ స్టెయిన్ అంచనా తర్వాత ఆర్సీబీ అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఆర్సీబీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. అయితే కొంత మంది డేల్ స్టెయిన్ అంచనా తప్పు అంటూ కామెంట్లు చేశారు.వాస్తవానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లో గొప్ప పునరాగమనం చేసింది. లీగ్ దశను రెండో స్థానంలో ముగించింది. ఆర్సీబీ జట్టు 14 మ్యాచ్‌లలో 9 గెలిచి 9 ఏళ్ల తర్వాత టాప్–2లోకి ప్రవేశించింది. ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకున్న తర్వాత దక్షిణాఫ్రికా మాజీ లెజెండ్ డేల్ స్టెయిన్ ఈ కీలక అంచనా వేశాడు. "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది!" అని డేల్ స్టెయిన్ అంచనా వేయడంతో ఆర్సీబీ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. క్వాలిఫయర్–1లో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించడం ద్వారా ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకున్న సమయంలో డేల్ స్టెయిన్ నుంచి ఈ కీలక ప్రకటన వచ్చింది.ఆర్సీబీ అభిమానులు చాలా కాలంగా తమ జట్టు తొలి ఐపీఎల్ టైటిల్ కోసం ఎదురుచూస్తున్నారు. డేల్ స్టెయిన్ ఈ అంచనా వారి ఆశలను మరింత పెంచింది. డేల్ స్టెయిన్ ఈ అంచనా నిజమవుతుందా లేదా ఈ సారి కూడా ఆర్సీబీ తన తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంటుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విషయం ఫైనల్ మ్యాచ్ ద్వారా తెలియనుంది. ఇదిలా ఉండగా.. దీనికి ముందు డేల్ స్టెయిన్ చాలా అంచనాలు వేశాడనే సంగతి తెలిసిందే. చివరిసారి డేల్ స్టెయిన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి ఐపీఎల్‌లో 300 పరుగులు సాధిస్తుందని పేర్కొన్నాడు. కానీ అది తప్పు అని తేలింది. ఇప్పుడు ఆర్సీబీ అభిమానులు తమ జట్టు ఈ ఐపీఎల్ ట్రోఫీని ఎత్తే ఫైనల్ కోసం ఎదురుచూస్తున్నారు.

# విశ్వజి



## ప్రతిరోజూ ఈ గడ్డి జ్యూస్ తాగితే అద్భుతమైన ఫలితాలు మీసొంతం..

### సూపర్ పవర్స్ పక్కా

కాలం మారుతున్న కొద్దీ మనుషులు కూడా మారుతున్నారు. ప్రతిరోజూ ఎదో ఒక వైరస్, ఎదో ఒక ప్రమాదం పొంచిఉండే అవకాశం ఉండడంతో మనుషులందరూ ఆరోగ్యంపై ఎక్కువగా ద్రుష్టి సారిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది లేత గోధుమ గడ్డిని జ్యూస్ మాదిరిగా చేసుకొని తాగుతున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో చాలా రకాల పోషక విలువలు దాగి ఉన్నాయి. ఇవి మనిషిని ఆరోగ్యంగా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇందులో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే చాలా మంది వీటి జ్యూస్ తాగేందుకు ఇష్టపడుతున్నారు. అయితే ఈ జ్యూస్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? దీని తాగడం వలన ఎలాంటి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు: గోధుమ గడ్డి: ఒక కప్పు నీరు: అర కప్పు నిమ్మరసం: ఒక టీస్పూన్ తేనె: ఒక టీస్పూన్ “నోట్లో మెత్తగా కరిగిపోయేలా..మైసూర్ పాక్ ని ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి..స్వీట్ షాపుని మించిన టేస్ట్” తయారుచేయు విధానం: గోధుమ గడ్డిని చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. మిక్సీ జార్‌లో గోధుమ గడ్డి, నీరు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి, జ్యూస్‌ను వేరు చేయాలి. రుచి కోసం నిమ్మరసం, తేనె కలుపుకోవచ్చు. తాజాగా తయారుచేసిన జ్యూస్‌ను వెంటనే తాగాలి. ఎలా తాగాలి: గోధుమ గడ్డి జ్యూస్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. రోజుకు 30-60 మి.లీ. జ్యూస్ తాగవచ్చు. మొదట్లో తక్కువ మోతాదులో ప్రారంభించి, నెమ్మదిగా పెంచుకోవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్ కొందరికి వికారం కలిగిస్తుంది. దీనిని నివారించడానికి, నిమ్మరసం లేదా అల్లం రసం కలుపుకోవచ్చు. ప్రయోజనాలు: “రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే” రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి మంచిది. శరీరానికి శక్తిని అందిస్తుంది. క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గమనిక: గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల కొందరికి వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు గోధుమ గడ్డి జ్యూస్ తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే గోధుమ గడ్డి జ్యూస్ తాగాలి.

## వానాకాలంలో పచ్చళ్లు పాడవకుండా ఉండాలంటే ఏం చేయాలి?..





### ఈ టిప్స్ పాటిస్తే ఎన్నాళ్లయినా ఫ్రెష్‌గా..

ఎండాకాలం అయిపోయి వర్షాకాలం వచ్చేస్తోంది. అయితే సాధారణంగా ఎండాకాలంలో ఆవకాయ, మాగాయ, నిమ్మకాయ అనేక రకాల పచ్చళ్లను తయారుచేసి పెట్టుకుంటారు. వర్షాకాలంలో వేడి వేడి అన్నంలో కాస్త నెయ్యి, ఓ ముక్క ఊరగాయ వేసుకుని తింటే ఆ రుచే వేరు. అయితే వానాకాలంలో చాలామందికి అతిపెద్ద సమస్య ఊరగాయలు పాడైపోవడం, బూజు పట్టడం. గాలిలో తేమ అధికంగా ఉండటం, వాతావరణం చల్లబడటం వంటి కారణాలతో ఊరగాయలు త్వరగా చెడిపోయే ప్రమాదం ఉంటది. ఊరగాయ పెట్టడం ఎంత కళో..దాన్ని ఎక్కువ కాలం ఫ్రెష్ గా, రుచిగా కాపాడుకోవడం కూడా అంతే నైపుణ్యం. ఈ వర్షాకాలంలో మన ఊరగాయలను పాడవకుండా, వాటి అద్భుతమైన రుచిని నెలల తరబడి ఎలా ఆస్వాదించాలో ఇక్కడ చూడండి. గాజు జాడీలు ఊరగాయలను నిల్వ చేయడానికి ప్లాస్టిక్ లేదా స్టీల్ డబ్బాల కన్నా గాజు జాడీలే ఉత్తమం. ఇవి రసాయన ప్రతిచర్యలకు లోనుకావు. ఊరగాయ రుచిని, స్వచ్ఛతను కాపాడతాయి. జాడీని ఉపయోగించే ముందు వేడినీళ్లతో శుభ్రంగా కడిగి, పూర్తిగా ఆరబెట్టాలి. అందులో ఏమాత్రం తడి ఉండకూడదు. ఊరగాయను జాడీలో వేసిన తర్వాత పైన తప్పకుండా ఆవనూనె లేదా నువ్వుల నూనె పొరలా వేయాలి. ఈ నూనె పొర ఒక రక్షణ కవచంలా పనిచేసి గాలి, తేమ లోపలికి చేరకుండా అడ్డుకుంటుంది. ప్రతిసారీ ఊరగాయ తీసినప్పుడు నూనె పొర సరిగ్గా ఉందో లేదో గమనించండి. శుభ్రమైన చెంచా తరచుగా మనం చేసే పొరపాటు ఏంటంటే.. ఊరగాయ లేదా పచ్చడిని జాడీలో నుంచి తీయడానికి తడి లేదా మనం అన్నం తిన్న చెంచాను ఉపయోగిస్తుంటాం. అయితే ఇట్ల చేయడం వల్ల ఊరగాయలోకి తేమ, ఇతర పదార్థాలు చేరి త్వరగా చెడిపోతుంది, బూజు పడుతుంది. కాబట్టి ఊరగాయను తీయడానికి ఎల్లప్పుడూ పొడిగా, శుభ్రంగా ఉన్న చెంచానే వాడండి. అలాగే ఉపయోగించిన తర్వాత జాడీ మూతను గాలి చొరబడకుండా గట్టిగా మూసివేయడం మర్చిపోకండి. వెనిగర్ లేదా సిట్రిక్ యాసిడ్ వర్షాకాలంలో ఊరగాయలను కాపాడుకోవడానికి వెనిగర్ లేదా సిట్రిక్ యాసిడ్ ఒక అద్భుతమైన ఉపాయం. ఇవి సహజసిద్ధమైన పరిరక్షకాలుగా పనిచేస్తాయి. ఊరగాయ కలిపేటప్పుడు లేదా కలిపిన తర్వాత ఒకటి లేదా రెండు చెంచాల వైట్ వెనిగర్ లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ కలపండి. ఇది ఊరగాయ లెవల్ ని తగ్గించి, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి పెరుగుదలను అరికడుతుంది. సిట్రిక్ యాసిడ్ కూడా ఇదే విధంగా పనిచేస్తుంది. ఇది పొడి రూపంలో మార్కెట్లో సులభంగా దొరుకుతుంది. చిటికెడు సిట్రిక్ యాసిడ్ కలిపితే సరిపోతుంది. ఈ రెండూ ఊరగాయను సురక్షితంగా ఉంచడమే కాకుండా దాని సహజమైన రుచిని కూడా కాపాడతాయి. ఎండలో ఆరబెట్టడం ఊరగాయ పర్ఫెక్ట్ గా రావాలన్నా, ఎక్కువ కాలం నిల్వ ఉండాలన్నా అందులో వాడే ముడి పదార్థాలు (కాయలు, ముక్కలు), మసాలా దినుసులు పూర్తిగా పొడిగా ఉండాలి. తేమ అన్నది ఉండకూడదు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇది కొంచెం కష్టమైన పనే అయినా, ఎండ తగిలినప్పుడు ఒకటి రెండు రోజులు ఎండబెట్టడం తప్పనిసరి. ఊరగాయలో తేమ ఎంత తక్కువగా ఉంటే, అది అంత ఎక్కువ కాలం మన్నుతుంది. ప్రియుడితో పత్తాపారం కోసం..తల్లి ఫుడ్ లో నిద్రమాత్రలు కలుపుతున్న 15 ఏళ్ల కూతురు..చివరికి షాకింగ్! నిరంతర పర్యవేక్షణ ఊరగాయ జాడీని ప్రతి వారం లేదా పదిహేను రోజులకోసారి తనిఖీ చేస్తూ ఉండాలి. పైన ఏమైనా చిన్నపాటి బూజు ఏమాత్రం కనిపించినా, వెంటనే ఆ భాగాన్ని జాగ్రత్తగా తీసివేసి, అవసరమైతే కొద్దిగా నూనె కలపండి. ఊరగాయ రంగు, వాసనలో ఏమైనా తేడా ఉంటే గమనించండి. ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలు, వర్షాకాలంలో కూడా మీ ఊరగాయలు నెలల తరబడి తాజాగా, రుచిగా ఉంటాయి.

## ప్రతిరోజూ ఒక్క గ్లాస్ ఈ జ్యూస్ తాగితే 50 ఏళ్ళు వచ్చినా 25 ఏళ్ల మాదిరిగా కనిపిస్తారు



మనందరికీ బీట్‌రూట్ తెలిసిందే. ఇది సమృద్ధిగా పోషకాలు, విటమిన్స్ కలిగిన ఒక దుంప జాతికి చెందిన కూరగాయ. దీని కూర తినడం లేదా, దీని రసం తాగడం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ బీట్‌రూట్ రసంలో అనేక నైట్రేట్లు, యాంటీ యాక్సిడెంట్లు, విటమిన్స్ ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని అందించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మ సౌందర్యానికి కూడా చాలా బాగా పని చేస్తాయి. అయితే ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వలన ఎలాంటి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. బీట్‌రూట్ జ్యూస్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం: “నోట్లో మెత్తగా కరిగిపోయేలా..మైసూర్ పాక్ ని ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి..స్వీట్ షాపుని మించిన టేస్ట్” బీట్‌రూట్‌లో ఉన్న నైట్రేట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెదడు ఆరోగ్యం: బీట్‌రూట్‌లోని నైట్రేట్లు మెదడుకు ఆక్సిజన్ సరఫరాను పెంచి జ్ఞాపకశక్తిని, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఈ రసం చిత్తవైకల్యం, అల్జీమర్స్ వంటి జ్ఞాన సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ: బీట్‌రూట్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ %జ%లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ కల్పిస్తుంది. అలాగే వృద్ధాప్య ప్రభావాలను నియంత్రించి, అకాల వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడుతుంది. దీని కారణంగా యవ్వనంగా, ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంటాము. “రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే” చర్మ ఆరోగ్యం బీట్‌రూట్ రసం చర్మానికి మెరుపును ఇస్తుంది. వయసు పెరిగినా.. ఈ రసం చర్మాన్ని యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. వేక్ ఫారెస్ట్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక అధ్యయనంలో 55 సంవత్సరాలు.. అంతకంటే పైగా వయస్సు గల 26 మంది వ్యక్తులు ప్రతిరోజూ బీట్‌రూట్ రసం తాగడం ద్వారా మెదడు కనెక్టివిటీ మెరుగుపడిందని కనుగొన్నారు. శక్తిని పెంచడం: బీట్‌రూట్ రసం శరీర అలసట, కండరాల బలహీనతను తొలగించి శక్తిని పెంచుతుంది. ఇది కండరాలకు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరిచి ఓర్పు పెంచుతుంది. ఈ రసం కాలేయాన్ని డీటాక్స్ చేస్తుంది. బీటాలైన్‌లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో ఇది కాలేయం నుండి విషాన్ని తొలగించడం, కొవ్వు కాలేయం నివారించడం, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే బీట్‌రూట్ రసం తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది కడుపును నిండుగా ఉంచుతుంది. ఇది జీవక్రియను పెంచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

# మార్కెట్

## మరింత ఆకర్షణీయంగా..

### వాట్సాప్ స్టేటస్ కోసం నాలుగు సరికొత్త ఫీచర్లు




ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ఈ యాప్‌ను ప్రస్తుతం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా నిర్వహిస్తోంది. ఇప్పటికే ఎన్నో ఆకట్టుకునే ఫీచర్లను వాట్సాప్‌లో అందిస్తున్నారు. అనేక కొత్త ఫీచర్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే స్టేటస్‌కు పాటల్ని జోడించడం, నచ్చిన వ్యక్తులను ‘మెన్షన్’ చేసే సదుపాయం తీసుకొచ్చిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ త్వరలో మరో నాలుగు సరికొత్త స్టేటస్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ విషయాన్ని మెటా తన అధికారిక బ్లాగ్‌లో ప్రకటించింది. నచ్చిన లేఅవుట్, మోర్ విత్ మ్యూజిక్, ఫొటో స్టిక్కర్స్, యాడ్ యువర్స్.. ఈ నాలుగు స్టేటస్ ఫీచర్లను యూజర్లకు త్వరలో పరిచయం చేయనున్నట్లు వెల్లడించింది. కొత్త ఫీచర్లు ఇవే.. వాట్సాప్ యాప్‌లోనే కొల్లేజ్‌ను సృష్టించే సౌకర్యాన్ని అందిస్తోంది. నచ్చిన లేఅవుట్‌తో కొల్లేజ్‌ను రూపొందించవచ్చు. ఎడిటింగ్ టూల్స్ సాయంతో స్టేటస్‌లను మరింత ఆకర్షణీయంగా తయారు చేసుకోవచ్చు. యూజర్లు గరిష్ఠంగా ఆరు ఫొటోలను ఎంచుకొని, వాటిని వివిధ లేఅవుట్‌లలో కొల్లేజ్‌గా రూపొందించుకోవచ్చు. ఇక రెండోది.. వాట్సప్ స్టేటస్‌లకు మ్యూజిక్ యాడ్ చేసే సదుపాయాన్ని మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ తాజాగా తీసుకొచ్చింది. ఈ ‘మోర్ విత్ మ్యూజిక్’ ఫీచర్‌తో యూజర్లు ఒక పాటను నేరుగా వారి స్టేటస్‌గా పోస్ట్ చేయొచ్చు. ఫొటోలను స్టిక్కర్లుగా మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. దీని సాయంతో ఫొటోను స్టిక్కర్‌గా మార్చేసి స్టేటస్‌లో పోస్ట్ చేయొచ్చు. మీకు నచ్చిన విధంగా స్టైలింగ్ చేస్తూ ప్రత్యేకతను చాటొచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌ల్లో ఇప్పటికే విజయవంతమైన ఇంటరాక్టివ్ టూల్ ‘యాడ్ యువర్స్’ ఫీచర్ త్వరలో వాట్సప్‌లోకి వచ్చేస్తోంది. దీనివల్ల యూజర్లు తమ ఫ్రెండ్స్‌ను స్టేటస్ సంభాషణలో చేర్చొచ్చు. ఈ కొత్త ఫీచర్లతో వాట్సప్ స్టేటస్ మరింత ఆకర్షణీయంగా మారనుంది.

## గోల్డ్ లోన్లు తీసుకునేవారికి ఊరట!






### రూ.2 లక్షలలోపు రుణగ్రహీతలకు మినహాయింపునివ్వండి

### ఆర్బీఐ నూతన మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన

న్యూఢిల్లీ : బంగారు రుణాలపై రిజర్వుబ్యాంక్ ప్రతిపాదించిన కొత్త మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేసింది. బంగారం తాకట్టుపై రూ.2 లక్షల లోపు తీసుకునే రుణ గ్రహీతలకు ఈ మార్గదర్శకాల నుంచి మినహాయింపు నివ్వాలని సూచించింది. సెంట్రల్ బ్యాంక్ రూపొందించిన ఈ మార్గదర్శకాలపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో చివరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా తమిళనాడుకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు ఈ ముసాయిదా మార్గదర్శకాలు చిన్నస్థాయి రుణ గ్రహీతలకు రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సూచన చేసింది. గత నెలలో ఆర్బీఐ పసిడి రుణాలపై ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో పసిడి తనఖా పెట్టుకొని ఇచ్చే రుణ విలువ, ఈ పసిడి విలువలో 75 శాతం కంటే మించరాదని పేర్కొంది. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులకు రుణాలు లభించడం కష్టతరంకానున్నదని తమిళనాడు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ జారీ చేసిన ముసాయిదాను ఆర్థిక సేవల విభాగం పరిశీలించింది. చిన్న బంగారు రుణ గ్రహీతల అవసరాలపై ప్రభావం పడకుండా ఉండే కొత్త మార్గదర్శకాలను జారీ చేయాలని ఆర్బీఐకి సూచించింది. ఈ నూతన నిబంధనలు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. గత నెలలో జారీ చేసిన ముసాయిదా మార్గదర్శకాలపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీంతో సెంట్రల్ బ్యాంక్ ప్రత్యేక దృష్టి సారించింది. పలువురు రాజకీయ పార్టీలు, ఆర్థిక విశ్లేషకుల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన ఆర్బీఐ..తుది మార్గదర్శకాలను మార్చివేయాలను కుంటున్నది.

## అపోలో 8 వేల కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ : ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను రూ.390 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.254 కోట్లతో పోలిస్తే 54 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.4,944 కోట్ల నుంచి రూ.5,592 కోట్లకు ఎగబాకినట్టు వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసుకున్నది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి మాట్లాడుతూ..వచ్చే ఐదేండ్లలో రూ.8 వేల కోట్ల పెట్టుబడితో మరో 4,300 పడకలను ఏర్పాటు చేయబోతున్నట్లు, దీంట్లో తొలి దశలో 2 వేల పడకల అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్నాయన్నారు. దీంతోపాటు హైదరాబాద్, పుణె, కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలో ఏర్పాటు చేస్తున్న కేర్ టచ్‌పాయింట్లు, నూతన ఆసుపత్రులు ఈ ఏడాది అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. రోగులకు ప్రపంచస్థాయి చికిత్స అందించాలనే ఉద్దేశంతో నూతన మెడికట్ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతీ షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది.

# టెన్త్ పరీక్షల నిర్వహణలో చంద్రబాబు,లోకేష్ పెయిల్

### పేపర్లను కూడా సక్రమంగా దిద్దించలేని అసమర్థులు

### మీ వల్ల ఎందరో విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షోభ

### ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించిన జగన్



అమరావతి : టెన్త్ పరీక్షల నిర్వహణలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోయిందని పేర్కొన్నారు. మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయని అన్నారు. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని తీవ్రంగా విమర్శించారు.. మీరు మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోందని స్పష్టం చేశారు. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించలేక పోయారని దుయ్యబట్టారు.. మీరు ఘోరంగా విఫలమై విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారని మండిపడ్డారు. ప్రతి స్టూడెంట్ కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తం చేసే పరిస్థితిని తీసుకు వచ్చారని.. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.. 'చంద్రబాబు గారూ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అసలు పరీక్షల నిర్వహణ సమయంలోనే మీ బేలతనం బయటపడింది. ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయి. అయినాసరే తప్పులను సరిదిద్దుకోకపోవడం మీ అసమర్థతకు నిదర్శనం కాదా? రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచస్థాయిలో పోటీ-ని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడు-నేడు, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా బోధన ఇలా ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు. పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడిలోనూ విఫలమవుతున్నారు. మీరు చేసిన తప్పుల వల్ల విద్యార్థులు బలైపోవడానికి వీల్లేదు. ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయండి. తుది ఫలితాలు వచ్చేంతవరకూ -టె-న్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు- నిలిపివేయండి. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో మొదలు అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని జగన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు

### సిఐడి విచారణకు హాజరైన ఆర్కె

గుంటూరు : వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఐడీ విచారణ ముగిసింది.. రెండు గంటలపాటు- సీఐడీ అధికారులు ఆర్కేను విచారించారు.వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి గుంటూరు సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి అంశంలో సీఐడీ విచారణకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. టీ-డీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో తనకు నోటీ-సు ఇచ్చారని తెలిపారు. నోటీసు ఇవ్వడంతో తాను విచారణకు హాజరయ్యానని చెప్పారు. తాను ఆ రోజు లేనని... దాడి జరిగిన అంశం నాకు తెలియదని అని విచారణలో చెప్పానన్నారు.నాకు నోటీ-స్ ఇవ్వడమే దారుణం. 2021లో జరిగిన అంశంపై పోలీసులు విచారణ చేశారు. అదే దర్యాప్తులో కొత్తగా నోటీ-సులు ఇవ్వడం దారుణం. నారా లోకేష్ పై నేను గెలిచాను కాబట్టే తప్పుడు కేసులు పెడుతున్నట్లు- అనిపిస్తుంది. రాజకీయ కక్షయతోనే నన్ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. అనేక కేసుల్లో నన్ను ఇరికించాలని చూశారు ఎక్కడ ఏది కనిపించలేదు. నేను కేసులో ఉన్నట్లు- ఎలాంటి ఆధారాలు లేవు. ఎవరు నా పేరుని చెప్పి కూడా ఉండరు. సీసీటీ-వీ ఫుటేజ్ లో ఎక్కడ నేను లేను. ఛార్జ్ షీట్ వేసే ముందు కావాలని నా పేరుని ఈ కేసులో చేర్చారని ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.

## మావోయిస్టులపై వేట.. నంబాల ఎన్‌కౌంటర్

### నిరసనగా జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపు

### మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల

రాయ్‌పూర్ : వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టుబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు- పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లూ వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు- పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు- రివార్డు ఉందని తెలిపారు.

## పిసిసి చీఫ్‌వి చిల్లర వ్యాఖ్యలు

### ఎక్స్ వేదికగా హరీష్ రావు ఖండన

హైదరాబాద్ : పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు- అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి,సిఎం రేవంత్‌రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు, నిజం అయిపోవు అని పేర్కొన్నారు. పెళ్ళి లోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప ఆయన ఆరోపించినట్లు- ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా కలిసింది లేదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మహేష్‌కుమార్ గౌడ్ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు- వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు హరీష్‌రావు సూచించారు.

## ఐపిఎస్ అధికారి పిఎస్సార్‌కు అస్వస్థత ఆస్పత్రిలో చికిత్స

విజయవాడ : ఏపీపీఎస్సీలో అవకతవకల కేసులో అరెస్టు అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అస్వస్థతతకు గురైనట్లు తెలిసింది. జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ గా ఉన్న పీఎస్సార్‌కు ఉదయం బీపీ హెచ్చు తగ్గులు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎకో తీయించడంతో గుండె సంబంధిత ఇబ్బంది ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. గుండె జబ్బులకు సంబంధించి స్పెషల్ వార్డులో పీఎస్సార్ ఆంజనేయులును ఉంచారు. ప్రస్తుతం వైద్య సేవలు కొనసాగిస్తున్నారు.కాగా.. గ్రూప్-1 మెయిన్స్ జవాబపత్రాల మూల్యాంకన కుంభకోణం కేసు విచారణలో ఆశ్చర్యకరమైన వాస్తవాలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఆర్ఐలో సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులును ఏ1గా, క్యామ్‌సైన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ ఎ2గా చేర్చారు. ఇటీవలకస్టడీకి తీసుకుని విచారించారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలను పొందిన క్యామ్‌సైన్ సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు- పోలీసుల విచారణలో ప్రాథమికంగా రుజువైంది. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం విషయంలో పీఎస్సార్ ఆంజనేయులు చెప్పినట్లే నడుచుకున్నానని, నిబంధనలకు విరుద్ధంగా చేయకూడదని చెప్పినా ఆయన వినలేదని ఏపీపీఎస్సీ కాన్ఫిడెన్షియల్ విభాగం సహాయ కార్యదర్శి వెంకట సుబ్బయ్య ఇప్పటికే విచారణలో వెల్లడించారు.

## వైఎస్ విగ్రహాలకు టిడిపి జెండాలి

### మహానాడులో జగన్ నామ స్మరణ తప్ప మరోటి ఉందా

### అధికార అహంతో విర్రవీగితే అనుభవించక తప్పదు

### వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్ రెడ్డి

కడప : దివంగత నేత వైయస్సార్ కడప జిల్లాకు సేవచేసి అభివృద్ధి పథంలో నడిపించారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. అటువంటి మహనీయుడు విగ్రహాలకు టీడీపీ జెండాలు కట్టడం సమంజసమా? అని ప్రశ్నించారు. సున్నితంగా ఇది తప్పు అని పోలీసులకు అవినాష్ రెడ్డి ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆరోపించారు. దీంతో అక్కడి ప్రజలు ఆ జెండాలను పక్కన పెట్టారని తెలిపారు. ఆ తర్వాత పోలీసులు వ్యవహరించిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. అసలు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులపై కేసులు పెట్టి ఇష్టారీతిన కొట్టారని ఆరోపించారు. ఆ పోలీసులకు టీ-డీపీ నాయకులు జీతాలు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. తాము అతన్ని పోలీసుగా కాకుండా రౌడీగా పరిగణిస్తామన్నారు. మీ పరిధి దాటి మీరు రౌడీగా ప్రవర్తిస్తే మేము సహించాలా..? అని ప్రశ్నించారు. తాజాగా కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. మొన్న యువకులను నడిరోడ్డుపై ఇష్టారీతిన కొట్టారు. కొందరు అధికారులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు. రేపు వైఎస్సార్సీపీ గెలిచాక ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది..? మహానాడులో వైఎస్సార్సీపీ వాళ్లకు తడిసిపోతుంది అంటు-న్నారు. మాకు కాదు తడిసిపోయేది..మీ కార్యకర్తలకు తడిసిపోతుంది. రేపు ప్రభుత్వం మారి పోతే నువ్వు సింగపూర్ పారిపోతారు. మీరు మగాళ్ళైతే రేపు మీరు అధికారం కోల్పోయిన తర్వాత రాష్ట్రంలో ఉండండి. రేపు మీ టీడీపీ వారి ప్రాణాలకు మీరు రక్షణగా ఉంటారా..? ఇది తప్పు అని చెప్పాల్సిన చంద్రబాబు కూడా వైఎస్సార్సీపీ వారికి ఏ పథకం ఇవ్వొద్దు అంటున్నారు. మీరు తెస్తున్న ఈ సంస్కృతి రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నువ్వు అధికారంలో ఉన్నావు కాబట్టి వస్తారు.. అది బలుపు కాదు వాపు. నువ్వు కడపలో పెట్టీ-మాట్లాడాలంటే నువ్వు రద్దు చేసిన మెడికల్ సీట్ల గురించి చెప్పాలి. మెడికల్ కాలేజ్ లను ప్రైవేట్ పరం చేసి ప్రజల నెత్తిన భారం వేస్తున్నావని ఆయన వ్యాఖ్యానించారు. ఏంటి తడిసిపోయేది లోకేష్... ఏమి చేయగలవ్.. అరెస్ట్ చేయించి కొట్టిస్తావు అంతేగా.. ఆ తర్వాత నీ పరిస్థితి ఎంతో ఆలోచించుకో..నీ కార్యకర్తల పరిస్థితి ఏంటో గుర్తు చేసుకో.. మీరు, ఎమ్మెల్యేలు చేస్తున్న దోపిడీ నుంచి మీరు తప్పించుకునే అవకాశమే లేదు. మీరు భయపడితే ఇక్కడ ఎవరు భయపడరు.. ఈ ఏడాది కాలంలో నువ్వు చేసింది పింఛన్ పెంపు మాత్రమే. అదీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛను ఇవ్వలేదు. గ్యాస్ లబ్ది ఏ ఊరికి వెళ్ళినా అడుగుదాం.. సగానికి పైగా అందలేదు. నువ్వు ఎంతమందిని జైల్లో వేయగలవు లోకేష్..?ఎన్టీఆర్ కంటే మహానాడులో జగన్ నామ స్మరణ మాత్రమే చేశారని సతీష్ ఘాటు- వ్యాఖ్యలు చేశారు.

## ఉద్దేశ్యపూర్వకంగానే వంశీని జైలులో పెట్టారు

### ఆరోగ్యం క్షీణించేలా చేస్తున్న తీరు దారుణం

### ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది: పేర్ని

మచిలీపట్నం : గడిచిన 115 రోజులుగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఉద్దేశ్యపూర్వకంగా జైలులో ఉంచారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఎలాగైనా ఆయన్ని ఇబ్బందులు పెట్టాలని కక్షయ సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. కృష్ణా జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ఒక కేసులో బెయిలు వస్తుందంటే మరో కొత్త కేసు నమోదు చేస్తున్నారన్నారు.. కేసు మీద కేసు అంటూ తప్పుడు కేసులు పెడుతున్నారని.. వంశీ విషయంలో దేవుడు ఉన్నాడు.. న్యాయస్థానాల్లో అంతిమంగా న్యాయం గెలుస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. చివరికి కూటమి ప్రభుత్వం దిగజారి మానవత్వం కూడా మరచి ఆరోగ్యాన్ని క్షీణింప జేయాలని దుర్బుద్ధితో ఇంత తతంగం నడుపుతున్నారని విమర్శించారు.. గతంలో చంద్రబాబు జైలుకు వెళ్లగానే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి.. అచ్చెన్నాయుడు పైల్స్ వస్తాయి.. వంశీ విషయంలో మాత్రం కోర్టుల నుంచి అనుమతులు తెచ్చుకోవాల్సి వచ్చిందని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.. ఏదో రకంగా బలి చేయాలని కస్టడీల మీద కస్టడీలకు తీసుకుంటు-న్నారన్నారు.. ఆయన పరిస్థితి విషమించి కింద పడిపోయినా ఆరోగ్యం బాగానే ఉందని అని సర్టిఫికెట్ తీసుకుంటు-న్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. 'అచ్చెన్నాయుడు మాత్రం పైల్స్ కోసం రమేష్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు.. చంద్రబాబు బాగాలేదని బెయిల్ తెచ్చుకుని బయటకు వచ్చి ఒక్కరోజు కూడా ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోలేదు.. బయటకు వచ్చాక రాజకీయాలు మానలేదు.. చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడు యముడి పాత్రలో ఉంటే సతీ సావిత్రి పాత్రలో వంశీ భార్య పోరాటం చేస్తుంది.. ఈ తప్పుడు కేసుల్లో మహా అయితే ఇంకొక పది రోజులు జైలులో పెట్టగలరు.. వంశీ బయటకు వస్తాడు.. ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చిండా రాజకీయాలు చేస్తున్నారు.. ఇలాంటి పాలకులను ఎన్నుకోవటం రాష్ట్ర ప్రజల దురదృష్టం.. గన్నవరం లోనే మిన్నగా వెన్నుపోటు- కార్యక్రమం చేస్తాం.. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇచ్చినవి మొత్తం తప్పుడు రిపోర్టులు అని అర్థమైంది..' అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.ధర్మంగా వైద్యం చేయాల్సిన వైద్యులు తప్పుడు రిపోర్టులు ఇచ్చారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. హైకోర్టు న్యాయస్థానం వల్లే ఆయన ప్రాణాలతో బయటకు రాగలిగే పరిస్థితి.. 5న ఆయుష్ ఆస్పత్రి న్యాయస్థానానికి హెల్త్ బులెటిన్ ఇస్తుందన్నారు.. వంశీని కుట్రలు, కుతంత్రాలతో తుదముట్టించేందుకు చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.. వంశీనే గన్నవరం ఇంచార్జ్ గా ఉంటారని.. లోకేష్ మీ రెడ్ బుక్ మడిచి ఎక్కడైనా పెట్టు-కోవాలన్నారు.. మీకు చేతనైన పని చేసుకో.. ఇంతకన్నా మమ్మల్ని ఏం చేస్తామని చెప్పారు.. వైసీపీ నేతల్ని జైలులో పెట్టించి మీరు సాధించేది ఏదీ లేదని.. కనీసం వైసీపీ కార్యకర్తల కళ్ళల్లో భయం చూడగలిగారా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక తిరుమల వెంకన్న సహా అందరికీ కష్టాలు మొదలయ్యాయని.. ఏపీలో దేవుడి ఆస్తులు వల్ల పార్టీ నేతలకు పప్పుబెల్లాల్లా పంచుతున్నారన్నారు.. 10 తరగతి మూల్యాంకనం ఆ శాఖ మంత్రి పనితీరుకు నిదర్శనమని.. ఆయన చేతకాని తనం వల్ల ముక్కు పచ్చలారని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై అబద్ధాలు కట్టిపెట్టండి

### రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎక్కడివి

### మంత్రి ఉత్తమ్ తదితరులపై హరీష్ రావు మండిపాటు

సిద్దిపేట : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు.

## మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లు విడుదల

అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులకు అధికారిక పోర్టల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీతో లాగిన్ అయి వారి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఏపీ డీఎస్సీ హాల్ టికెట్ విడుదల సందర్భంగా మంత్రి లోకేష్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి' అని ఆకాంక్షించారు. ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు- రిలీజ్ అయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఈసారి అధికారులు వాట్సప్ ద్వారా కూడా అభ్యర్థులు హాల్ టికెట్లు- డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 95523 00009కు మెసేజ్ చేస్తే చాలు. హాల్ టికెట్లు- పొందవచ్చని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ,ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ- విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు.

## ఏలూరు కలెక్టరేట్‌లో నలుగిరికి కరోనా

### హోం ఐసోలేషన్‌కు ఉద్యోగులు

ఏలూరు : దేశవ్యాప్తంగా మరోసారి కరోనా పంజా విప్పుతోంది.. తెలుగు రాష్ట్రాల్లోనూ వరుసగా కేసుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఏపీలో పలు జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.. తాజాగా, ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి కలకలం సృష్టించింది.. కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందిలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ వైద్య బృందం కరోనా టెస్టులు నిర్వహిస్తున్నారు.. పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారు. నాలుగురోజుల క్రితం శాంతినగర్ లో ఉండే ఇద్దరు వృద్ధులకు పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. వారిద్దరు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు-న్నారు.. ఇప్పుడు మరో నాలుగు కేసులు వెలుగు చూసినట్టు- అయ్యింది.. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.. అయితే, కరోనా మహమ్మారి బారిన పడకుండా.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

## అఖిల్ వివాహానికి రేవంత్‌కు నాగార్జున ఆహ్వానం



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ నటుడు నాగార్జున దంపతులు కలిశారు. తమ కుమారుడు అఖిల్ వివాహ వేడుకకు రావాలని ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ వారిని అభినందించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తరవాత నటుడునాగార్జున సిఎం రేవంత్‌ను కలవడం ఇదే మొదటిసారి.

## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.

## అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటు

### ఏపీ ఐటీ శాఖ ఉత్తర్వులు జారీ

అమరావతి : అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటుపై ఏపీ ఐటీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ ఎంవోయూను ర్యాటిఫై చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీని నిర్మాణానికి మూడు సంస్థలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. టీ-సీఎస్, ఎల్అండ్‌టీ-, ఐబీఎం సంస్థలు దీన్ని నిర్మించనున్నాయి. క్వాంటం పార్క్‌లో ఐబీఎం.. 156 క్యూబిట్ క్వాంటం సిస్టం-2ను ఏర్పాటు- చేయనుంది. టీ-సీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సర్వీసెస్, సొల్యూషన్స్ సేవలు, క్వాంటంపై పరిశోధన, హైబ్రిడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీస్ అందించనుంది. క్లైంట్ నెట్‌వర్క్, స్టార్టప్‌ల నిర్వహణకు ఇంజినీరింగ్ నైపుణ్యాలను ఎల్అండ్‌టీ- అందించనుంది. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ -టె-క్నాలజీ పార్క్ సిద్ధం కానుంది.



# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

### తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక

మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్ల చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.



# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ

'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ- ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటు-ంది.



# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

### ఫోటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

### రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్

ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమింట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు.ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.






# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు

### గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం
### నంది అవార్డులను కూడా ఎపి పునరుద్ధరించాలి
### నటుడు, నిర్మాత ఆర్ .నారాయణమూర్తి

ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

# శ్రీలంక పోయిన దానిని మాత్రం నిర్లక్ష్యం చేయని అనసూయ

అందాల ముద్దుగుమ్మ అనసూయ ప్రస్తుతం శ్రీలంకలో బిజీబిజీగా గడుపుతుంది.అనసూయ ఇటీవల కొత్త ఇంట్లోకి గృహప్రవేశం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇంటిలో అడుగుపెట్టింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేసాయి. ఇక గృహ ప్రవేశం తర్వాత అనసూయ శ్రీలంక టూర్‌కి వెళ్లింది. ఫ్యామిలీతో అక్కడికి వెళ్లిన అనసూయ అక్కడి అందాలని తన ఫాలోవర్స్‌కి కూడా చూపిస్తూ రచ్చ చేస్తుంది. రీసెంట్‌గా బికినీ ట్రీట్ కూడా ఇచ్చింది. స్విమ్మింగ్ పూల్‌లో జలకాలు ఆడుతూ అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది అనసూయ.అయితే విహార యాత్రకి వెళ్లిన కూడా అనసూయ వర్కవుట్ మాత్రం ఆపడం లేదు%ొ%టూర్ టూరే, వర్క్ అవుట్లు వర్క్ అవుట్లే అన్నట్టు ఉంది ఆవిడ పరిస్థితి. శ్రీలంక వెళ్లిన జిమ్ లో కసరత్తులు చేస్తూనే ఉంది ఈ ముద్దుగుమ్మ. సెల్ఫ్ కేర్ మీద కాన్సెంట్రేట్ చేసినట్టు చెప్పుకొచ్చిన అనసూయ కొన్ని పిక్స్ షేర్ చేసింది. ఇక కుటుంబంతో కలిసి షాపింగ్ కూడా చేశారు అనసూయ. భర్త పిల్లలతో కలిసి శ్రీలంకలో కొన్ని వస్తువులు కొన్నారు. ఏది ఏమైన అనసూయ శ్రీలంక టూర్‌ని బిజీ బిజీగా గడిపేస్తుంది. ఆక ఆమె టూర్ ఫొటోలు ఫ్యాన్స్‌కి ఫుల్ కిక్కిస్తున్నాయి. ఇక అనసూయ కెరీర్ విషయానికి వస్తే.. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనుసూయకు జబర్దస్త్ మంచి క్రేజ్‌ను సంపాదించి పెట్టింది. జబర్దస్త్ ద్వారా వచ్చిన ఫేమ్‌తో సినిమాల్లో కూడా అవకాశాలు అందుకుంది ఈ బ్యూటీ. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. పుష్ప చిత్రంతో ఈ అమ్మడి క్రేజ్ పాన్ ఇండియాకి కూడా పాకింది. ప్రస్తుతం అనసూయ జడ్జ్‌గా, నటిగా అదరగొడుతుంది. అనేక సినిమాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలను పోషించి తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న అనసూయ వరుస సినిమాలలో నటిస్తూ ఫుల్ బిజీ ఆర్టిస్ట్ గా మారిపోయింది. తన నటనకు గాను అనసూయ ఎన్నో అవార్డులను సైతం సొంతం చేసుకుంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com